కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 14, అక్టోబర్ 2026 16 పేజీలు



యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన కోట దుర్గరాజ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలోని రేగుంట కు చెందిన కోట దుర్గరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు దుర్గరాజ్ తెలిపారు.

2లో..



కొందరు అధికారుల ఇష్టా రాజ్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించని చందంగా, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రతినెల వేతనాలు జారీ చేసినప్పటికీ కొన్ని శాఖ ల జిల్లా అధికారులు వేతనాలు అందజేయడంలో తీవ్ర ఇబ్బందులు పెట్టడంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత మూడు నెలలుగా ప్రతి నెలా జీతాలు చెల్లిస్తుండటంతో ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. సకాలంలో జీతాలు అందుతుండటంతో ఆర్థికంగా కొంత ఊరట లభిస్తోంది. కాక జగిత్యాల జిల్లాలో కొన్ని శాఖల్లో ఉన్నతాధికారుల వ్యవహారశైలి, కఠిన వైఖరి కారణంగా ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులు, ప్రతిరోజూ జిల్లాలో40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ప్రయాణించి కార్యాలయాలకు సమయానికి చేరుకుంటూ తమ బాధ్యతలను సమర్థవంతంగా..

2 లో..

ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు

ప్రభుత్వం ప్రతినెల వేతనాలు జారీ

కొన్ని శాఖల జిల్లా అధికారులు అత్యుత్సాహం

కొందరీ ఉద్యోగుల వేతనాలు నిలిపి వేస్తున్న వైనం

కొన్నిజెన్సీలు వేతనాలలో భారీ కటింగ్

తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

గోదావరి పుష్కర ఘాట్ వద్ద 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, మంథని-రామగుండం రహదారిపై హెలిప్యాడ్ నిర్మాణ పనులు, సమీకృత డివిజన్ కార్యాలయాల భవనం, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, మరో 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...

2లో..

జిల్లాల ఏర్పాటు ప్రజలకు పాలనను చేరువ చేసింది "మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్"

బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలు

పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణతో ప్రజలకు పాలన మరింత చేరువైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం దశాబ్ది వేడుకను ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్..

భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో..



2లో..

కొందరు అధికారుల ఇష్టా రాజ్యం

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ, కొందరు అధికారుల నుంచి అనవసర ఒత్తిడి, కఠినమైన వ్యవహారశైలి ఎదురవుతోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొందరి ఉద్యోగులను అధికారులు ఒత్తిడికి గురి చేయడం కాకుండా సమయానికి వచ్చిన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడు ఉన్నతాధికారి ఒత్తిడి కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తెలిసింది. ఈ ఘటనను ప్రస్తావిస్తూ, రెగ్యులర్ ఉద్యోగులే మానసిక ఒత్తిడికి గురవుతున్న పరిస్థితుల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నా ధైర్యంతో విధులు నిర్వర్తిస్తూ అనేక కష్టాలు అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల జీతాలు పొందుతున్న కొందరు రెగ్యులర్ అధికారులు సమయపాలన పాటించకపోయినా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ విధమైన ద్వంద్వ వైఖరి కారణంగా దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంటోందని చెబుతున్నారు. ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించడం స్వాగతించదగిన పరిణామమని ఉద్యోగులు పేర్కొంటున్నారు. అయితే, జీతాల చెల్లింపుతో పాటు ఉద్యోగులతో గౌరవప్రదంగా వ్యవహరించడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, విధులు నిర్వహించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వం బాధ్యత అని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై అనవసర ఒత్తిడిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, అన్ని స్థాయిల ఉద్యోగులతో సమానంగా, గౌరవప్రదంగా వ్యవహరించేలా చూడాలని సంబంధిత ఉన్నతాధికారులకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అందజేస్తున్న వేతనాలలో కొన్ని ఏజెన్సీలు భారీగా కోతలు విధిస్తున్నారని ఆ డబ్బులను ఎందులో జమ చేయడం లేదని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా జీతాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. జీతాల చెల్లింపులో ఏ అధికారి కూడా అడ్డంకులు సృష్టించకూడదనీ ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి వస్తున్న వేతనాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆయా శాఖల అధికారులు వెంటనే వేతనాలు ఉద్యోగులకు అందజేయాలని అంతేకాకుండా కొన్ని ఏజెన్సీలు భారీగా కట్ చేస్తున్న వేతనాలను అరికట్టాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

గోదావరి పుష్కర ఘాట్ వద్ద 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, మంథని-రామగుండం రహదారిపై హెలిప్యాడ్ నిర్మాణ పనులు, సమీకృత డివిజన్ కార్యాలయాల భవనం, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, మరో 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను నాలుగు రోజుల్లోగా ఖరారు చేయాలని సూచించారు. సమీకృత డివిజన్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, మార్చి 2027 నాటికి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనులకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షి స్తూ, నిర్దేశిత గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి లెక్కలపై సమరం!

రూ.6,324 కోట్లు ఏమయ్యాయి?
ఓడీలు ఎందుకు తెస్తున్నారు?
కొనుగోళ్లు, టెండర్లపై ఆరోపణలు

గోదావరిఖని,ప్రభాతవార్త:

సింగరేణిలో ఏం జరుగుతోంది? కార్మికుల జీతాలు, సంక్షేమానికి నిధుల కొరత ఎందుకొస్తోంది? సంస్థ ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత ఎక్క? కొనుగోళ్లు, టెండర్లపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేదెవరు? సింగరేణి కార్మిక గర్జన సభకు ముందు బీఆర్ఎస్ నాయకులు సంధించిన ప్రశ్నలివి. సింగరేణి వ్యవహారాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న ఆ పార్టీ నేతలు.. కార్మికుల ప్రయోజనాలను విస్మరించారని విమర్శించారు. గోదావరిఖని సింగరేణి స్టేడియం మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, కోరుకంటి చందర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

నిధుల లెక్కలేవీ?

సింగరేణి అభివృద్ధి పేరుతో పక్కన పెట్టినట్లు చెబుతున్న రూ.6,324 కోట్ల నిధులు ఏమయ్యాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. కార్మికుల జీతాలు, సంక్షేమ అవసరాల కోసం ప్రతి నెలా రూ.4,000 కోట్ల మేర ఓవర్‌డ్రాఫ్ట్ (ఓడీ) తీసుకుంటున్నట్లు చెబుతున్నారని పేర్కొన్నారు. నిధుల నిల్వలు ఉన్నాయని చెబుతూనే మళ్లీ ఓడీలు ఎందుకు తీసుకురావాల్సి వస్తోందని నిలదీశారు. సింగరేణి ఆర్థిక వ్యవహారాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఆదాయం, ఖర్చులు, అప్పులు, నిధుల నిల్వలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



కొనుగోళ్లపై కాక రేపిన ఆరోపణలు

సింగరేణిలో సోలార్ ప్లాంట్లు, డీజిల్, పెట్రోల్ కొనుగోళ్లు, ఓబీ పనుల టెండర్లు, పేలుడు పదార్థాల సేకరణలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. సంస్థ ప్రయోజనాల కంటే కొందరి ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని పరోక్షంగా ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా సంస్థను నష్టాల దిశగా నడిపిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల తరపున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.



సభతో ప్రభుత్వానికి సవాల్

సింగరేణి కార్మికుల సమస్యలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లేందుకే కార్మిక గర్జన సభ నిర్వహిస్తున్నట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరిఖని సింగరేణి స్టేడియం మైదానంలో మరుసటి రోజు సాయంత్రం 5 గంటలకు జరిగే సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి కార్మికులకు కేసీఆర్ అండగా నిలిచారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారసత్వ ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాలను సభలో ప్రస్తావిస్తామని చెప్పారు. కార్మికులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్థిక వ్యవహారాలపై స్పష్టత, కొనుగోళ్లు-టెండర్లపై వచ్చిన ఆరోపణలకు సమాధానం, కార్మికులకు ఇచ్చిన హామీల అమలు.. ఈ మూడు అంశాలు కార్మిక గర్జన సభలో కీలకం కానున్నాయి. బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందిస్తేనే ఆయా అంశాలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలి

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న యువ నాయకులకు పదవుల్లో తగిన అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

మాజీ ఎంపీ బాల్క సుమన్ లాగా చైర్మన్ పీఠంపై దుర్గారాజ్ స్కెచ్..!

మెట్ పల్లి పట్టణంలోని రేగుంటకు చెందిన మాజీ ఎంపీ బాల్క సుమన్ తన తండ్రి కోసం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో ప్రత్యేకంగా కేటాయించుకున్న నేపథ్యంలో ఇప్పుడు మరల అదే గ్రామానికి చెందిన కోట దుర్గరాజు సీఎం రేవంత్ కు నమ్మిన బంటుగా ముద్రపడడంతో... అదేవిధంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవి కోసం తన అత్తమ్మ కొమిరెడ్డి లలిత కు కేటాయించాలని ప్రత్యేకంగా కలిసినట్లు విశ్వసనీయ సమాచారం..!

జిల్లాల ఏర్పాటు ప్రజలకు పాలనను చేరువ చేసింది మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మొదటిపేజీ తరువాయి

హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లాల ఏర్పాటు వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, హామీలపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు మందగించాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసిందని, దీనివల్ల సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారి హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమానికి సంబంధించి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలపై నిర్వహించనున్న సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



జిల్లాల పునర్వ్యవస్థీకరణ పరిపాలన వికేంద్రీకరణకు నాంది...

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ పరిపాలన వికేంద్రీకరణకు నాంది పలికిందని, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు చేరువ కావడంతో స్థానికంగానే సేవలు పొందే అవకాశం ఏర్పడిందని తెలిపారు. జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ వేగవంతమైందని, జిల్లాల ఏర్పాటు కేవలం సరిహద్దుల మార్పు కాకుండా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లా ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం...

మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని, అయితే రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, పార్కింగ్ వంటి మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శిస్తూ, కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకుని ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంట రాములు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉష, మార్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, పెంచాల శ్రీధర్, కొయ్యడ సతీష్, కొయ్యడ విక్రం, వివిధ మండలాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామాల సరిహద్దు సర్వే సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా చేపట్టాలని, భూములకు సంబంధించిన సమాచారం పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా అధికారి, డీఐ లు భూముల రీసర్వే చేపడుతున్న గ్రామాలలో పర్యటించి, ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. లైసెన్సుడ్ సర్వేయర్ల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన సమాచారం తప్పులు లేకుండా, పకడ్బందీగా సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, డీఐలు, సర్వేయర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



పాస్‌పోర్ట్ పోయినది

శివ శ్రీనివాస్ అను నా పేరు మీద జారీ చేయబడిన పాస్‌పోర్ట్ నంబర్ B0801959 ను, నేను నా స్వగ్రామమైన దమ్మన్నపేట నుండి గొల్లపల్లికి నా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో ఎక్కడో పోగొట్టుకున్నాను. కావున, ఎవరికైనా ఈ పాస్‌పోర్ట్ దొరికినట్లయితే దయచేసి క్రింది ఫోన్ నంబర్‌కు సమాచారం అందించి, పాస్‌పోర్ట్‌ను నాకు అందజేయగలరని మనవి చేస్తున్నాను. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 7032090754

ఇట్లు,
శివ శ్రీనివాస్

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT:JAGTIAL

G.W.O.P. No.14 of 2026

Between :-

Sara Nishath W/o Late M.A Moin, Age: 38 Years, R/o: H.No 5-5-96, Gunj Street of Jagtial town and Mandal, Jagtial District.

Md Abdul Hassan S/o Late M.A Moin, Age 17 Years (Minor)

Sayma Naaz S/o Late M.A Moin, Age 13 Years (Minor)

Md Abdul Hussain S/o Late M.A Moin, Age 11 Years

(Minor) All are R/o: H.No 5-5-96, Gunj Street of Jagtial town and Mandal,Jagtial District.

...Petitioner

And

The Sub Registrar Jagtial To whomsoever it may concerned.

...Respondents

Where as the above named petitioners by plaintiff have filed GWOP, suit against the respondents No 1 & 2 and inspite of sending of notice you are evading to take the same the case is posted to 14-10-2026 at 10:30 AM for your appearance and counter and defends if any before the Hon'ble Court filing which the matter will be decided in your absence

(By Order of the Court)

Sd/-
Bhumi Ramana Kumar
Advocate for Petitioner/Plaintiff
H.No B-85 Dharoor Camp
Jagtial, Pin No 505327
Cell No 9966615514

పూల పండుగతో మినీ ట్యాంక్‌బండ్ కళకళ

- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
- ఆటపాటలతో సందడిగా మారిన ప్రాంగణం..
- పాల్గొన్న వైద్య సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు





పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పవిత్ర ఆధ్వర్యంలో పెద్దపల్లి మినీ ట్యాంక్‌బండ్‌పై మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పూల పండుగ వేడుకలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు ఇతర శాఖల ఉద్యోగులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఆటలాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

దీపారాధనతో వేడుకలకు శ్రీకారం

స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సతీమణి స్వరూప ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మకు దీపారాధన చేసి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడిపాడుతూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూలతో ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరిలో సంతోషాన్ని నింపుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు.

ఉల్లాసాన్ని పంచిన పూల పండుగ

బతుకమ్మ వేడుకలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని డాక్టర్ పవిత్ర పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారికి ప్రసాదం అందించడంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించారు.

అధికారుల సమన్వయంతో నిర్వహణ

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ సమన్వయంతో వేడుకలను నిర్వహించారు. కలెక్టరేట్ ఏవో బండి ప్రకాశ్, వైద్యులు సంజనేష్, లక్ష్మీభవాని, అతుల్య, అనుదీప్, ఈవెంట్ ఆర్గనైజర్ నరసయ్యతో పాటు ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పవిత్ర కృతజ్ఞతలు తెలిపారు.

జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బతుకమ్మలను అందంగా అలంకరించి,పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పండుగ విశిష్టతను చాటుతూ సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓలు హనుమంతు,వసంత,ఎల్ టి కిరణ్ కుమార్,ఎంఎల్‌హెచ్‌పీ సాయి సుస్మిత,ఏఎన్ఎంలు విజయ,రుక్మిణి,అరుణ ,శారద,రమాదేవి,ఆశా వర్కర్లు సరోజన, దేవి,దేవేంద్ర,రజిత,శారద తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.



కుమ్మరికుంట గుట్టల్లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురు పట్టివేత.. రూ.15 వేల నగదు, 5 సెల్‌ఫోన్లు, 6 బైక్‌లు స్వాధీనం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట గ్రామ శివారులో గుట్టల్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో జూలపల్లి పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా,పేకాట నిర్వహిస్తున్న ముగ్గురు నిర్వాహకులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్మరికుంట గ్రామ శివారులోని గుట్టల్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో జూలపల్లి ఎస్సై బి. మల్లేష్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పేకాట స్థావరంపై దాడి చేశారు.ఈ సందర్భంగా ఐదుగురిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.15 వేల నగదు,ఐదు సెల్‌ఫోన్లు,ఆరు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తులు జూలవల్లి,చొప్పదండి,ఎలిగేడు,ధర్మారం మండలాలకు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు.పేకాట నిర్వహిస్తున్న ముగ్గురు నిర్వాహకులు పరారయ్యారని,వారి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దాడిలో ఎస్సై బి. మల్లేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పవన్ కుమార్,మనోహర్, శ్రీనివాస్, శ్రీకాంత్, శివకుమార్ పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్...

- సుభాష్‌నగర్‌లో పోలీసుల తనిఖీలు
- 20 ద్విచక్ర వాహనాలు సీజ్
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- సీఐ రంజిత్ రావు





సుల్తానాబాద్, ప్రభాతవార్త: నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో మంగళవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబ జీవితం, భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించవద్దని సూచించారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు.ప్రజల భద్రతకు భరోసా కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, నేరాలను నియంత్రించడం కోసం ఇటువంటి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రకుమార్, అశోక్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని ఓం సేన యూత్ అద్దాల మండపం, శాంతినగర్‌లోని శ్రీ కోదండరామాలయంలో ప్రతిష్టించిన అమ్మవార్లను పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీష్, నాయకులు పడాల సతీష్ గౌడ్, గురువరెడ్డి కర్ణకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో ముగిసిన రాష్ట్రస్థాయి అత్యా పాత్య క్రీడలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో రాష్ట్రస్థాయి అత్యా పాత్య పోటీలు ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించారు. ఈ పోటీలను కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. పోటీల లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పురుషుల విభాగంలో 19, మహిళల విభాగంలో 16 జిల్లాలకు సంబంధించినటువంటి టీం లు పాల్గొన్నాయి. సోమవారం నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథులుగా ఎంఆర్ఓ కృష్ణా చైతన్య, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, మండల విద్యాధికారి గంగుల నరేషం పాల్గొని క్రీడాకారులకు కరాచలనం చేశారు. ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పురుషుల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలుగా హైదరాబాద్, మహబూబ్ నగర్ జట్లు, మహిళల విభాగంలో నాగర్ కర్నూల్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన జట్లు విజేతలు గా నిలిచినట్లు జగిత్యాల జిల్లా అత్యా పాత్యా అసోసియేషన్ అధ్యక్షులు డా. వాసం నవీన్ కుమార్, సెక్రటరీ కే రాజేష్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు, ఎంఎ.బారి, అధ్యక్షులు గిన్నెల విద్యా సాగర్, సెక్రటరీ జక్కుల నవీన్, జాయింట్ సెక్రటరీ గౌటి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు వీ. గంగాధర్ , లక్ష్మీనారాయణ, ఆల్ రౌండర్ గంగాధర్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బొద్దురి సతీష్, ఫిజికల్ డైరెక్టర్లు గౌటి రవీందర్, వాసాల రాజు, మహిపాల్ రెడ్డి,వాసం సంజయ్, కోచ్ దుర్గాదాస్ సభ్యులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రుత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా దేవి మండపాల వద్ద దేవి శరన్నవరోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శ్రీ దుర్గా దేవాలయం 1008 కలశ పూజ శోభాయాత్ర మెయిన్ రోడ్ హనుమాన్ దేవాలయం నుండి కార్గిల్ చౌరస్తా నుండి గాంధీ రోడ్ నుండి దుర్గా దేవాలయం వరకు మహిళలు భక్తుల చే కలశలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల వాహనాల రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారం

-తక్షణ చర్యలు చేపట్టిన జిల్లా సంక్షేమాధికారి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన ఉచిత రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను జిల్లా సంక్షేమ శాఖ తక్షణమే పరిష్కరించింది.ఇటీవల లబ్ధిదారులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయగా,జగిత్యాల,కోరుట్ల రవాణా శాఖ కార్యాలయాల్లో శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని లబ్ధిదారులు సంక్షేమాధికారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ అంశంపై జిల్లా మహిళా,శిశు,వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ ఆడేపు భాస్కర్ వెంటనే స్పందించారు.ఆయన ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎం.కొండయ్య జగిత్యాల జిల్లా రవాణా అధికారి సమ్మానీ అహ్మద్‌ను కలిపి సమస్యపై చర్చించారు. దరఖాస్తులతో పాటు ఫారం 22/22ఏ, రెట్రోఫిట్‌మెంట్ సర్టిఫికెట్,వెహికల్ మ్యాప్ సమర్పించకపోవడం వల్లే రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో పడ్డాయని రవాణా అధికారి వివరించారు.వెంటనే స్పందించిన డి డబ్ల్యు ఓ డాక్టర్ ఆడేపు భాస్కర్ హైదరాబాద్‌లోని కిరణ్ టీపీఎస్ మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న కీలక పత్రాలన్నింటినీ తెప్పించారు.ఆ ధృవ పత్రాలను జిల్లా రవాణా అధికారికి అందజేసి,జగిత్యాల,కోరుట్ల కార్యాలయాల్లో దివ్యాంగులకు ఎలాంటి శ్రమ లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, దివ్యాంగుల సంఘాల నాయకులు అస్గర్ మొహమ్మద్ ఖాన్,రాజేష్,లబ్ధిదారుడు అనిల్ పాల్గొన్నారు.



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ప్రార్థన

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో ఉన్న ఎల్లమ్మ గుడి వద్ద వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు, కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్య క్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వనదుర్గ సభ్యులు మరియు మహిళలు, భగవత్ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రెడ్డి జన సంక్షేమ సంఘంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా రెడ్డి జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కరీంనగర్ రోడ్డులో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందమైన పూలతో బో డ్డమ్మను పేరించి చిన్న పెద్ద తేడా లేకుండా ఉయ్యాలో జంపాలో అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించు కొన్నారు. అనంతరం తీపి పదార్థాలు అల్పాహారం స్వీకరించారు ఈ కార్యక్రమంలో రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి కార్యవర్గ సభ్యులు మహిళలు, రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు .



కోరుట్ల వార్త



గజ, సింహ వాహనాలపై శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అష్టలక్ష్మి ఆలయాల్లో స్వామి వారు గజ, సింహ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామివారి శోభాయాత్రకు మహిళలు మంగళహారతులో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్య క్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఈవో విక్రం గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, బురుగు రామస్వామి, పలు ఆలయాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవలు వినోద్ ఆత్మీయులు

కోరుట్ల, ప్రభాతవార్త :



మారుపాక వినోద్ గత ఏడాది రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించగా,ఆత్మీయులు "మారుపాక"కు మర్నణ లేదని నిరుపేదలకు సేవల రూపంలో వినోద్ జీవించే ఉండాలనే ఆకాంక్షించారు. మంగళవారం వినోద్ ప్రథమ వర్ధంతికి మిత్రులు ఇటిక్యాల వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందించి అకాల మరణం చెందిన వినోద్ పేర ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతీ యేటా జ్ఞాపకార్థం వేసవి చలివేంద్రం అనాథలకు, వృద్ధాశ్రమాలకు చేయూత అందించాలనే సంకల్పంతో మంగళవారం వినోద్ ప్రథమ వర్ధంతికి అనాథల ఆకలి తీర్చాలనే వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ముగిసిన ఆర్ఎస్ఎస్ ప్రారంభిక్ శిక్ష వర్గ కార్యక్రమం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



రాష్ట్రీయ స్వయంసేవ కోరుట్ల నగర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రారంభిక్ శిక్ష వర్గ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. కరీంనగర్ విభాగ్ ప్రచారక్ రోద్రాస్ భానుచందర్ మాట్లాడుతూ బాల్య దశలో శిక్షణ పొందినటువంటి ఉత్తమ దేశభక్తులుగా తయారవుతారన్నారు. శిక్షణ పొందిన వారిలో క్రమశిక్షణ వ్యక్తి నిర్మాణం ఇతరుల పట్ల గౌరవంగా నడుచుకోవడం సమయపాలన అలవడుతాయన్నారు. ఏ శిక్షణా కార్యక్రమంలో 63 మంది విద్యార్థులు, వర్గ కార్యవాక్ జంగం ప్రసాద్, కరీంనగర్ విభాగ వ్యవస్థ ప్రముఖ వడ్లకొండ రాజ గంగాధర్, జిల్లా సహా వ్యవస్థాపక ప్రముఖ గట్ల శివకుమార్, జిల్లా బౌద్ధిక్ నారవేణి వేణు, నగర కార్యవాహ గట్ల ప్రవీణ్, సహ కార్యావాక్ అంజయ్య, రవికుమార్, నిర్వాహకులు రాజు, అనిల్, రోహన్, ప్రశాంత్, మహేష్, రాజ్ కుమార్, రంజిత్, గంగాధర్,కృష్ణమోహన్, రాజశేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పౌర సేవలకు పాతర!

- ఎఫ్ఎంసీ కోసం ప్రజల పడిగాపులు
- దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం
- రామగుండం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏదీ ?





గోదావరిఖని, ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులది. కానీ రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఎఫ్ఎంసీ) కోసం దరఖాస్తు చేసుకున్నవారు నిరీక్షించాల్సి వస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ పౌర సేవలు పొందేందుకే కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పత్రం కోసం పడిగాపులు

కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం అనేక కుటుంబాలకు అవసరమైన కీలక ధ్రువపత్రం. వారసత్వ సంబంధిత వ్యవహారాలు, బ్యాంకు లావాదేవీలు, ఇతర అధికారిక అవసరాల కోసం ఈ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. ఇలాంటి పత్రం సకాలంలో అందకపోతే సంబంధిత పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత పత్రం ఎప్పుడు వస్తుందో తెలియకపోవడం, దరఖాస్తు పురోగతిపై స్పష్టమైన సమాచారం లభించకపోవడం దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జాప్యంపై సమాధానమేది?

దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యానికి సిబ్బంది కొరత కారణమా? అధికారుల స్థాయిలో ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయా? క్షేత్రస్థాయి విచారణలో జాప్యం జరుగుతోందా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కార్యాలయంలో ఎన్ని ఎఫ్ఎంసీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటిలో ఎన్ని రోజులుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి? జాప్యాన్ని నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా సమస్యకు కారణాన్ని నిర్ధారించడం సాధ్యం కాదు. అయితే ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరుగుతున్నట్లయితే దానిని సమీక్షించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

డిజిటల్ సేవలు ఏమైనట్లు?

ప్రభుత్వం పౌర సేవలను డిజిటల్ విధానంలోకి తీసుకువస్తున్నా, దరఖాస్తుదారులకు సకాలంలో ధ్రువపత్రాలు అందడమే ఆ వ్యవస్థ పనితీరుకు గీటురాయి. దరఖాస్తుల స్వీకరణతోనే ప్రక్రియ ముగిసిపోదు. వాటి పరిశీలన, విచారణ, ఆమోదం, ధ్రువపత్రాల జారీ వరకు ప్రతి దశలో జవాబుదారీతనం అవసరం. దరఖాస్తుల స్థితిని ప్రజలకు తెలియజేస్తూ, నిబంధనల ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి. లేకుంటే డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నా ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పవు.

కలెక్టర్ జోక్యం అవసరం

రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో ఎఫ్ఎంసీ దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలను తెప్పించుకొని, జాప్యానికి కారణాలను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన దరఖాస్తుదారులకు నిబంధనల ప్రకారం త్వరితగతిన పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లోనే జాప్యం ఎదురైతే సామాన్యులు ఇబ్బందులు పడక తప్పదు. అందుకే ఎఫ్ఎంసీ దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు స్పష్టమైన వివరాలు వెల్లడించడంతోపాటు, సేవల జాప్యాన్ని నివారించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలి. ఉన్నతాధికారుల పర్యవేక్షణతో ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

పెద్దపల్లిలో నేడు ఆహార భద్రత లైసెన్స్ మేళా



పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల సౌకర్యార్థం నేడు పెద్దపల్లిలో ఆహార భద్రత లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రత అధికారి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఉదయం 11 గంటల నుంచి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని 104వ గదిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడంతో పాటు గడువు ముగిసిన వాటిని పునరుద్ధరించుకోవాలని సూచించారు. మేళాకు సంబంధించిన ఇతర వివరాల కోసం 9666587569 నంబరును సంప్రదించాలని కోరారు.

హన్మంతునిపేటలో ఉచితంగా డయాబెటిస్ పరీక్షలు

- గ్రామంలో 56 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహణ



పెద్దపల్లి, ప్రభాతవార్త: మధుమేహాన్ని ప్రారంభ దశలో గుర్తించి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు తోడ్పడాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి రంగనాయక ఆధ్వర్యంలో హన్మంతునిపేటలో ఉచిత డయాబెటిస్ పరీక్షల కార్యక్రమం చేపట్టారు. డిస్ట్రిక్ట్ 320జి పరిధిలో మంగళవారం పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో సర్పంచ్ మ్యాడగోన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 56 మందికి పరీక్షలు చేశారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మధుమేహం వంటి వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ లింగాల తిరుపతి రెడ్డి, సెక్రటరీ లయన్ తాళ్ల మురళీకృష్ణ, సర్వీసెస్ డీసీ మెంబర్ లయన్ కొమ్ము కరుణాకర్, లయన్ బండి సంపత్, లయన్ వీరబోయిన శ్రీకాంత్, లయన్ గుర్రాల రమేష్‌తో పాటు పలువురు లయన్ సభ్యులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ రహిత సమాజం కోసం సమష్టి కృషి

- కలెక్టరేట్‌లో స్వేచ్ఛా రథం ప్రారంభం
- ఘటనల సమాచారానికి 080-69434343 నంబర్



పెద్దపల్లి, ప్రభాతవార్త:
శ్రమ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, వెట్టిచాకిరీ బాధితులకు సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా ప్రజలు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్వేచ్ఛా రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి, వెట్టిచాకిరీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వెట్టిచాకిరీ అనేది వ్యక్తుల స్వేచ్ఛ, గౌరవానికి భంగం కలిగించే సమస్య అని, దీని నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వేచ్ఛా రథం ద్వారా వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి, వెట్టిచాకిరీ దుష్ప్రభావాలు, బాధితులకు అందించే ప్రభుత్వ సహాయం గురించి ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగినట్లు తెలిసినా, ఎవరైనా వెట్టిచాకిరీకి గురవుతున్నట్లు గుర్తించినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించేందుకు, బాధితులకు సహాయం అందేలా చర్యలు కోరేందుకు టోల్‌ఫ్రీ బాండెడ్ లేబర్ హెల్ప్‌లైన్ 080-69434343ను వినియోగించుకోవచ్చని తెలిపారు. బాధితులు మాత్రమే కాకుండా ఘటనల గురించి తెలిసిన వారు కూడా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గౌరవంగా, స్వేచ్ఛగా జీవిస్తూ పనిచేసే వాతావరణం కల్పించడం అందరి బాధ్యతని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విభాగాలు, ప్రజలు కలిసి పనిచేసి వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి చేయాలని, బాధితులకు అండగా నిలుస్తూ దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్టోబర్ 15న ప్రజావేదిక ఎంపీడీవో అనిల్ రెడ్డి



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక 15 అక్టోబర్ 2026 నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిల్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓదెల మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో తేదీ 1ఏప్రిల్ 2025 నుండి 31 మార్చి 2026 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు 3అక్టోబర్ నుండి 14 అక్టోబర్ 2026 వరకు తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించి మండల స్థాయి ప్రజావేదిక 15 అక్టోబర్ 2026 గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇట్టి సమావేశానికి ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు

గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు

మంత్రి సీతక్కకు కృష్ణారావు విజ్ఞప్తి మేరకు మంజూరు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:కోరుట్ల నియోజకవర్గంలోని రెండు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరైనట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు మంగళవారం తెలిపారు.నియోజకవర్గంలోనిమెట్‌పల్లి మండలం ఏఎస్ఆర్ తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు, మల్లాపూర్ మండలం ఓబులాపూర్ తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మరో రూ. 20 లక్షలు వీబీజీ రామ్ జీ పథకం ద్వారా మంజూరైనట్లు వెల్లడించారు.సెప్టెంబర్ 18న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, ఆమె స్పందించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు జువ్వడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ ఒత్తిడితోటే అధ్యక్షుడు బదిలీ



మల్లాపూర్ ప్రభాతవార్త;

ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా ఓ పంచాయతీ కార్యదర్శి పై రాజకీయ నాయకుల ఒత్తిడితో జిల్లా అధికారులు బదిలీ చేయడం అధికారుల్లో జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశం కాగా ఆయన బదిలీ వెనుక రాజకీయ ప్రమేయమా లేక అధికారుల ప్రమేయం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్లాపూర్ మండల అధ్యక్షుడుగా పనిచేస్తున్న కొత్తదామరాజు పల్లి పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి అనూహ్యంగా బదిలీ కావడం పంచాయతీ కార్యదర్శులను అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. మండలంకు చెందిన ఓ రాజకీయ నాయకుడు ప్రభుత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఓ ప్రజాప్రతినిధి సహకారంతో ఈ బదిలీ జరిగిందనే వాదనలు వినిపిస్తున్నాయి. కాగా బదిలీని ఆపాలంటూ మండల పంచాయతీ కార్యదర్శులు అంతా కలిసి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసినప్పటికీ ఆగమేగాల మీద ఎంపీడీవో కార్యదర్శిని రిలీవ్ చేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తుంది. ఏది ఏమైనాప్పటికీ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలే తప్ప రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోబడి పని చేయొద్దనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి.

శేష వాహనంపై శ్రీ చెన్నకేశవనాథ స్వామివారి ఊరేగింపు

పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు స్వామివారిని శేష వాహనంపై ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్వామివారి సేవా ఊరేగింపులో పట్టణ ప్రముఖులు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోట సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఇబ్రహీంపట్నంలో మంగళవారం రోజున శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు స్వామి వారికి మంగహారతుతో స్వాగతం పలుకుతూ స్వామి వారిని దర్శించుకున్నారు.

దుర్గా మాత మంటపంలో లలితా పారాయణం



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త

:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గల దుర్గా మాత మంటపంలో అమ్మవారు మంగళవారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. “అన్నపూర్ణే సదాపూర్ణే శంకరప్రాణవల్లభే, జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం భిక్షాం దేహి చ పార్వతి“ అని స్తుతిస్తూ భక్తులు పరవశించిపోయారు. గ్రామ మహిళలచే అన్నపూర్ణ స్తోత్రం, మణిద్వీప వర్ణన, లలితా పారాయణం తదితర స్తోత్రాలు పఠించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గూడ రాజారెడ్డి, ఉపాధ్యక్షులు అలిశెట్టి రాజారెడ్డి, ధనుంజయ్, రాము, రవీందర్ దుర్గా కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం పోలీస్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్



ఇబ్రహీంపట్నం ప్రభాతవార్త:

మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో “ఇబ్రహీంపట్నం పోలీస్ క్రికెట్ లీగ్“ ను ఎస్ ఐ నవీన్ కుమార్ ప్రారంభించారు. మండలంలోని గ్రామాల యువత కోసం దసరా ఉత్సవాలలో భాగంగా డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ వాటికి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచనలతో “ఇబ్రహీంపట్నం పోలీస్ క్రికెట్ లీగ్“ ను ప్రారంభిస్తున్నట్టు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఇట్టి క్రికెట్ లీగ్ లో వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రికెట్ టీమ్ లతో పాటు ఇబ్రహీంపట్నం పోలీస్ టీమ్ కూడా పాల్గొంటుందని ఆయన తెలిపారు.

ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నెయ్యితో అభిషేకం, సువర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

మెట్‌పల్లి వార్త

ముత్యాల పెద్ద పోచమ్మ రహదారిని విస్తరించాలి



ఇరుకైన దారితో రైతులకు ఇబ్బందులు..తహసీల్దార్‌కు వినతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త

:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ముత్యాల పెద్ద పోచమ్మకు వెళ్లే రహదారిని విస్తరించాలని కోరుతూ రైతులు మంగళవారం తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో రెండు గొలుసుల వెడల్పు ఉన్న ఈ దారి ప్రస్తుతం ఇరుకుగా మారిందని, దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రహదారి ఇరుకుగా ఉండటంతో ట్రాక్టర్లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. సోమవారం మొక్కజొన్న లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రహదారిని పరిశీలించి, తక్షణమే విస్తరణ చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు భూమన్న, చిన్నయ్య, రాజేందర్, నందకిషోర్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి



జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మంగళవారం కలిసారు. కోరుట్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై వినతులు సమర్పించారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలం చెర్లకొండాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వంటశాల భవనం నిర్మాణం, పెద్దాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు, కోరుట్ల మండలం సంగెం గ్రామంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు వివరించారు.

నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే సంజయ్‌కు ఆహ్వానం

మల్లాపూర్, ప్రభాతవార్త



:మల్లాపూర్ మండల కేంద్రంలోని భారతమాత కూడలి వద్ద నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను సమితి సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు రుద్ర రాంప్రసాద్, మోర సతీష్, చింతలూరి రంజిత్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈసందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షి ంచి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పలు సమస్యలతో స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. ఆధునిక సాంకేతిక వ్యవస్థపై అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీమోసాలు, డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్



పోలీసింగ్ లో భాగంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో, పెట్రోలింగ్ ముమ్మరంచేయాలని, డయల్ 112 కు కాల్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ జ్యోతి, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

అంకిరెడ్డిపల్లిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలనే లక్ష ్యంతోనే స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని తెలిపారు. ఈ నూతన కార్డులతో పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ సరుకులు పొందేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేకూరేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగుల రాజి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు, ఉప సర్పంచ్ రమేష్, రేషన్ డీలర్ భీమ చంద్రం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సలీం, జీపీఓ లావణ్య, వార్డు సభ్యులు సుంకపాక శరత్, చింతల రవి, పోచంపల్లి రంగయ్య, సింగిరెడ్డి అనసూయ, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డిఎక్స్ యూత్ అమ్మవారి మండపంలో మహిళలు కుంకుమ పూజలు.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అమ్మవారి మండపంలో డిఎక్స్ యూత్ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సుల కోసం మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళ ద్రవ్యాలతో, పసుపు కుంకుమలతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. అనంతరం మహిళలందరికీ డిఎక్స్ యూత్ నిర్వాహకులు కుంకుమ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, డిఎక్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నూతన కార్యదర్శికి పాలక వర్గ సన్మానం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నూతనంగా విచ్చేసిన మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్ ను మంగళవారం గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ విజయ్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీను, రంజాన్ నరేష్, మహిళా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ మాత అలంకరణలో అమ్మవారు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగాధర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణ మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చేలా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అన్నప్రసాద వితరపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అందించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సమాన పనికి సమాన వేతనం అందించాలని వేతనంలో వివక్షత చూపరాదని డాక్టర్ లు డిమాండ్ చేశారు .రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్లు (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఇంటర్న్‌లు) ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ చౌక్ మీదుగా ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సమాన పనికి సమాన స్టైపెండ్ ఇవ్వాలన్నారు . సిరిసిల్ల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 31 మంది జూనియర్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు విదేశాలలో వైద్య విద్య ఎం బి బి ఎస్ పూర్తి చేసి, ప్రస్తుతం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ సి ఆర్ ఎం ఐ విధులు నిర్వహిస్తున్నారు. స్టైల్ పండు కూడా నెల నెల ఇవ్వకుండా ఆరు నెలకు ఒకసారి ఇవ్వడం జరుగుతుందన్నారు. నెలకి 5 వేల స్టైపెండ్ రోజుకి 166 మాత్రమే వస్తుందన్నారు .హైదరాబాద్ కోటిలోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామన్నారు.

కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కు ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

తెలుగు ఫోక్ అసోసియేషన్ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రికను కేంద్ర సహాయక హోం శాఖ మంత్రి బండి సంజయ్ కు ప్రధాన కార్యదర్శి సత్తార్ మంగళవారం అందజేశారు. నవంబర్ 1 నిర్వహిస్తున్నతెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు సహకరించాలని కోరారు. జానపద కళాకారులు, సినిమా రంగానికి దీటుగా పాటలను పాడడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి సహకారం లేనందున జానపద కళాకారులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య , సాంబారి నవీన్ ,నక్క శ్రీకాంత్ , విశ్వరాజు , మహేష్, రమేష్ , సతీష్ పొద్దుపొడుపు శంకర్ , తేలు విజయ తదితరులు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త

దశాబ్దం తర్వాత వడ్డెర కాలనీలో వెలుగులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పెద్దలింగాపూర్ రెండో వార్డు వడ్డెర కాలనీలో దశాబ్ద కాలం తర్వాత వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య వీటిని ఏర్పాటు చేయించడంతో కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సర్పంచ్ ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లవేణి రమేష్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, లైన్‌మెన్ అంజయ్య, వార్డు సభ్యులు ఎద్దు విజయ, బండారి రాణి, దర్శనం మరియా, లింగంపల్లి అనిల్, కరికే నవీన్, గుర్రాల అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి కొత్త బట్టలు అందజేత..

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని సారంపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా తన స్వంత ఖర్చులతో గ్రామపంచాయతీ సిబ్బంది ఏడుగురికి చీరలు, దుస్తులను అందజేశారు. అనంతరం జీపీ సిబ్బంది భరత్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పండుగ వేళ తమను గుర్తించి బట్టలు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్యనర్సయ్య గౌడ్, ఉప సర్పంచ్ సిరిసిల్లా వంశీ, పంచాయతీ కార్యదర్శి నాగుల హరిత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డమీది శ్రీనివాస్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ హనీఫ్, కోల రాజయ్య, బుర్ర ప్రభాకర్, గుగ్గిళ్ల అభిషేక్, గుగ్గిళ్ల రాము, సడిమెల వంశీ, రోహిత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చీ

బీడీ కార్మికులకు ఏడాదిగా వేతనాలు బకాయి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఠాగూర్ సౌదేకర్ బీడీ కంపెనీ కార్మికులకు 12 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని బీడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షుడు ముశం రమేశ్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ కూలీపై ఆధారపడి బతికే కార్మికులకు ఏడాది కాలంగా యాజమాన్యం పైసలు ఇవ్వకపోవడంతో పండుగ పూట కూడా పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పిల్లలకు కొత్త బట్టలు కూడా కొనివ్వలేని దీనస్థితిలో కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి రెండు రోజుల్లో బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో పాటు, కంపెనీ యజమాని ఇంటి ఎదుట కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి సూరం పద్మ, ఉపాధ్యక్షుడు జిందం కమలాకర్, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యాధికారిణి డా. కె.మనీషా పటేల్ కు ప్రతిష్టాత్మక డా. సి. కె. రావు పురస్కారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర పశువైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న డా. కె. మనీషా పటేల్‌కు ప్రతిష్టాత్మకమైన డా. సి. కృష్ణారావు మెమోరియల్ అవార్డు – బెస్ట్ క్లినిషియన్ అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని వెట్స్ హోమ్, శాంతినగర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. డా. కొమ్మెర మనీషా పటేల్ ప్రస్తుతం జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం, మాదాపూర్‌లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తూ, చౌలమద్ది పశువైద్య కేంద్రానికి అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు.పశువైద్య సేవలు, అత్యవసర వైద్యం, పశువ్యాధుల నియంత్రణ, టీకా కార్యక్రమాలు, పశుపోషకుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధికి ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా డా. మనీషా పటేల్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డును అంద జేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో



పశువైద్య సేవలు అందిస్తూ పశుపోషకుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు, పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, సహచర వైద్యులు, సిబ్బంది, పశు పోషకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియా ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జిల్లా స్థాయిలో, జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపులు తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించాయని పేర్కొన్నారు.ఈ అవార్డును తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నానని డా. మనీషా పటేల్ తెలిపారు.

డ్రైనేజీపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరం..

వెంటనే తరలించాలి

బీజేపీ నాయకుల డిమాండ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలోని తాసిల్ చౌరస్తా సమీపంలో పెట్రోల్ బంక్ పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వెంటనే తొలగించాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి లింగంపేట శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో తహసీల్ చౌరస్తా లోని ఎంఆర్ఓ కార్యాలయం వద్ద పురాతన కట్టడాన్ని తొలగించి,నూతనంగా ఖిఇండియన్ పెట్రోల్ బంక్ఖి నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇచ్చారు



అన్నారు అయితే,ఈ నిర్మాణ పనుల సమీపంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న డ్రైనేజీపైనే ప్రమాదకర రీతిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం పట్ల స్థానికంగా తీవ్ర అభ్యంతరాలు ఉత్తమవుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రధాన రహదారిని వెడల్పు చేసే సమయంలో డ్రైనేజీపై ఉన్న ఈ ట్రాన్స్ ఫార్మర్ వల్ల వాహనదారులకు, కాలినడకన వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది అన్నారు. అంతే కాకుండా మురుగు నీటి కాలువపై విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండటం భద్రత పరంగా కూడా ప్రమాద కరమని పేర్కొన్నారు .ప్రజల ఇబ్బందులను, భవిష్యత్ అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను వెంటనే అక్కడి నుంచి తొలగించి సురక్షితమైన ప్రదేశానికి తర లించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకులు ఆంకర్ సుధాకర్,చిట్టి శేఖర్ రావు, సతీష్, కిషోర్ సింగ్,బుర్ర ప్రమోద్ గౌడ్,గోడిసెల నాగరాజ్,షేర్ల మహేష్, మారంపల్లి రాకేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమ కారులపై కేసులు ఎత్తివేయాలి

ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులపై నమోదైన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన ఉద్యమకారులపై కేసులు కొనసాగించడం సరికాదని, ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 2022లో మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం కార్యక్రమానికి సంబంధించి నమోదైన కేసు విచారణలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు.ఈ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్ మాదిగపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ ప్రక్రియలో భాగంగా వారు ఎమ్మార్పీఎస్ తరఫు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్తో కలిసి కోర్టుకు హాజరై న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ



వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమించిన నాయకులపై నమోదైన కేసులను ప్రభుత్వం పునఃపరిశీలించి వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులపై కేసులు కొనసాగించడం వల్ల వారి పోరాట స్ఫూర్తిని దెబ్బతీయకూడదని, ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన నాయకులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులపై నమోదైన కేసులన్నింటినీ ఉపసంహరించుకుని, ఉద్యమకారులకు న్యాయం చేయాలని నక్క సతీష్ మాదిగ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గ అమ్మవారు...

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త :

జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శ్రీ జయ దుర్గ అమ్మవారు మంగళవారం మూడవరోజు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, ఫణిభూషణ్, ప్రసన్న, కట్ట శ్రీరామ్,భగీరథ, తమ్ముడు సాయి, హరీష్, తిరుపురం రాంచందర్, ద్యావన పెల్లి శంకర్, మాధురి, ఆయన్స్, ఆధ్వి తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



జగిత్యాల టౌన్3 పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.:

జగిత్యాల పట్టణంలోని టౌన్3 సెక్షన్ పరిధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, మరమ్మతుల కారణంగా బుధవారం (అక్టోబర్ 14) ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.11 కేవీ డైరీ ఫీడర్‌పై పనుల నేపథ్యంలో భవానీనగర్, బుడుగజంగాల కాలనీ, అయ్యప్ప గుడి, శాంతినగర్, పద్మనాయక ఫంక్షన్ హాల్ ప్రాంతం, కరీంనగర్ డైరీ, కరీంనగర్ రోడ్ ప్రాంతం, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జయశంకర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఒక ప్రకటనలో విద్యుత్ అధికారులు కోరారు.

సాంకేతిక వైద్య సేవల్లో యశోద ఆసుపత్రి ముందంజ

ప్రతి నెల రెండవ మంగళవారం జగిత్యాలలో వైద్యుల అందుబాటు రోబోటిక్ సర్జరీతో కీళ్ల సమస్యలకు చికిత్స : డా. విక్రమ్ బైరి



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త ఆధునిక వైద్య సాంకేతికతను అంది పుచ్చుకుంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో యశోద ఆసుపత్రి ముందుంటుందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు విక్రమ్ బైరి అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో పగలవరం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు . విక్రమ్ బైరి మాట్లాడుతూ ఎముకల అరుగుదల, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న పలువురికి ఆధునిక సాంకేతికతతో కూడిన రోబోటిక్ సర్జరీ ద్వారా చికిత్స అందించినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా నుంచి ఎంతోమంది హైదరాబాద్‌లోని తమ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని గుర్తు చేశారు.ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో హైదరాబాద్‌కు పోలేని రోగులకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రతి నెల రెండవ మంగళవారం జగిత్యాల పట్టణంలోని కనెక్ట్ ఆసుపత్రి యందు అందుబాటులో ఉంటామని తెలిపారు. పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కీళ్ల సమస్యలకు రోబోటిక్ సర్జరీ ద్వారా ఆధునిక చికిత్స అందిస్తున్నామని, తగిన వైద్య విధానాలతో రోగులు త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం తమ ఆసుపత్రిలో ఈహెచ్ఎస్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని విక్రమ్ బైరి తెలిపారు.ఈ సమావేశంలో మేనేజరులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ను కలిసిన బీజేపీ లేబర్ సెల్ నాయకుల

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..జగిత్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేందర్ ను భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా, పట్టణ లేబర్ సెల్ (కార్మిక విభాగం) ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు.నాయకులు అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ కట్టా విజయ్ కుమార్, జిల్లా కోకన్వీనర్ బండారి ప్రభాకర్, జగిత్యాల మండల రైతు కార్మిక సెల్ కన్వీనర్ బండారి గంగారెడ్డి, జాబితాపూర్ గ్రామ కన్వీనర్ గంగాధర్, సంజీవ్, సీనియర్ అసిస్టెంట్ రేఖా తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ పోలీసులకు ప్రశంసా పత్రాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎ. లక్ష్మారెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు రవి, అంజయ్య, సాగర్, మహిళా కానిస్టేబుల్ కీర్తన తమ విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభను పరిగణనలోకి తీసుకొని వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాల్లో పోలీసు సిబ్బంది చూపే నిబద్ధతను గుర్తించి ప్రోత్సహించడంలో భాగంగా ఈ ప్రశంసా పత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న



పోలీసు అధికారులు, సిబ్బందిని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని

20 ఏళ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసనకు గంగుల కమలాకర్ మద్దతు

కరీంనగర్, ప్రభాతవార్త :

వైద్య ఆరోగ్యశాఖలో సుమారు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదుట మంగళవారం నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎన్‌హెచ్ఎం జేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి గంగుల కమలాకర్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో సుమారు 500 మంది, రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు వైద్య సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులను ఇంకా కాంట్రాక్టు పద్ధతిలోనే కొనసాగించడం అన్యాయమన్నారు.అనుభవం, సీనియారిటీకి ప్రాధాన్యమివ్వాలిసుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు అదే కాంట్రాక్టు విధానంలో పదవీ విరమణ చేసే పరిస్థితి రావడం బాధాకరమని గంగుల కమలాకర్ అన్నారు. అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించకుండా, మరోవైపు కొత్త నియామకాలు చేపట్టడం సమంజసం కాదన్నారు. ఉద్యోగుల సీనియారిటీ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి, వారికి అందాల్సిన ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వైద్యశాఖను బలోపేతం చేయాలిప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో విషజ్వరాలు, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ వంటి అంటువ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బంది



పాత్ర కీలకమని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు.నగర అభివృద్ధి పనులపై విమర్శలుకరీంనగర్ నగరంలో రహదారులు, కేబుల్ బ్రిడ్జి, రివర్‌ఫ్రంట్, తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు నిలిచిపోయాయని గంగుల కమలాకర్ ఆరోపించారు. రహదారుల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. నగరంలో రహదారులు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు వైద్య ఉద్యోగుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, వారి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం రామగుండంలో పర్యటించనున్న నేపథ్యంలో ఉద్యోగులను ఆయనకు పరిచయం చేసి, వారి సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తానన్నారు. పార్టీ తరఫున రాష్ట్రస్థాయిలో ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఈ. రమేష్, ఉపాధ్యక్షుడు ఎండీ కలిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటేష్, సంయుక్త కార్యదర్శి కే. రమేష్, జిల్లా సమన్వయకర్త ఎస్. సాగర్‌తో పాటు పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలకు సిద్ధం కండి

... సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలన్ని విజయవంతంగా పూర్తి చేయాలి.

.. బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం .

.కరీంనగర్,ప్రభాతవార్త

:ఈ నెల 17వ తేదీతో 'సేవా సంకల్ప్ అభియాన్' ముగియనున్న నేపథ్యంలో, పార్టీ నిర్దేశించిన ప్రోగ్రాంలన్నీ విజయవంతంగా పూర్తి చేసేలా, రాబోయే 50 రోజుల పాటు ప్రజా సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మరింత దూకుడుగా పోరాటాలు నిర్వహించేలా బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య నేతల సమావేశంలో కీలక దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు మంగళవారం రోజున కరీంనగర్లోని మహాశక్తి దేవాలయ ఆవరణలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయి ని మల్లేశం మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ఎన్నికల హామీల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక రాష్ట్ర స్థాయి సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ వైఫల్యాలను గడపగడపకూ తీసుకెళ్లి ఎండగట్టాలని కోరారు.ఈ నెల 17



తర్వాత రాబోయే 50 రోజుల పాటు అనుసరించాల్సిన వివిధ కార్యక్రమాలు, ఆందోళనలు, ధర్నాలపై నేతలకు స్పష్టమైన ప్రణాళికను వివరించారు.కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి చేపట్టబోయే కార్యక్రమాలన్నిటినీ విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టే ప్రజా ఉద్యమాలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, కన్న కృష్ణ, సీనియర్ నాయకులు గుజ్జు శ్రీనివాసరావు, వైదరామానుజం, చేవూరి సత్యం, శ్రవణ్ , ముత్యాల జగన్ రెడ్డి , గుంజేటి శివకుమార్, మైనారిటీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ లతో పాటు బీజేపీఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక గర్జన జయప్రదం చేయండి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

సింగరేణి కార్మిక గర్జన రామగుండం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు హాజరై జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



సమయస్ఫూర్తితో వృద్ధుడి ప్రాణాలు కాపాడిన హోంగార్డు

కరీంనగర్ క్రైమ్,అక్టోబర్ 13 (ప్రభాతవార్త)



:వ్యక్తిగత సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఒక వృద్ధుడిని కరీంనగర్ లేక్ అవుట్‌పోస్ట్ హోంగార్డు సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలతో కాపాడారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వివరాల ప్రకారం... బొమ్మిడేని కొమురయ్య (80) అనే వృద్ధుడు వ్యక్తిగత కారణాల వల్ల బలవన్మరణానికి యత్నించగా, ఆ సమయంలో అక్కడే ఉన్న లేక్ అవుట్‌పోస్ట్ హోంగార్డు 767 వి. అంజనేయులు అప్రమత్తమై తక్షణమే స్పందించారు. తన ప్రాణాలకు తెగించి వృద్ధుడిని రక్షి ంచడంతో పెను ప్రమాదం తప్పింది.అనంతరం రక్షి ంచిన వృద్ధుడిని సురక్షి తంగా ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై లేక్ అవుట్‌పోస్ట్ ఆర్ఎస్ఐ బి. రమేష్ స్పందించి వృద్ధుడి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. వృద్ధాప్యంలో వారికి అండగా ఉండాలని, ఎలాంటి వ్యక్తిగత సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొనేలా కుటుంబ సభ్యులు తోడుగా నిలవాలని ఆయన సూచించారు.ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడటంలో చాకచక్యంగా వ్యవహరించిన హోంగార్డు వి. అంజనేయులును పోలీసు ఉన్నతాధికారులు, స్థానికులు అభినందించారు.

బతుకమ్మ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

లైటింగ్, శానిటేషన్, భద్రతకు అత్యంత ప్రాధాన్యత

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్సవాలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

బతుకమ్మ ఉత్సవాలపై అధికారులతో సమీక్ష

కరీంనగర్, ప్రభాతవార్త :



జిల్లాలో బతుకమ్మ పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలతోపాటు నగరంలో బతుకమ్మ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహిళాభివృద్ధి, మెప్మా, డి.ఆర్.డి.ఏ అధికారులు అంగన్వాడి సిబ్బందిని, స్వయం సహాయక సంఘాల సభ్యులను, ప్రజా ప్రతినిధులను, ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఉన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బతుకమ్మలు నిమజ్జనం చేసే ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అక్కడ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పోలీస్, మెడికల్, యువజన క్రీడా శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, తాగునీరు తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరంలో బతుకమ్మ ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మానేరు నది, మానకొండూర్ కొత్తపల్లి, చెరువులు, చింతకుంట, కాకతీయ కెనాల్ ప్రాంతాల్లో లైటింగ్ శానిటేషన్ సహా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల కోసం పలు అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

జాతీయ రహదారులపై ధర్నాలు చేస్తే కఠిన చర్యలు

సమస్యలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి

హుజురాబాద్ ఏసిపి వి. మాధవి హెచ్చరి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధమైన మార్గాలను ఆశ్రయించాలని, జాతీయ రహదారులపై ధర్నాలకు దిగి ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి వి. మాధవి తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ....హుజురాబాద్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని, చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తారని స్పష్టం చేశారు. కేసుల్లోని వాస్తవాలు, సాక్ష్యాధారాలను పరిశీలించి దర్యాప్తు పూర్తి చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈలోపు ఫిర్యాదుదారులు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. రహదారి దిగ్బంధం చేసిన మహిళలపై కేసు...సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన బజ్జూరి తిరుమల (57) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 9న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఏసిపి వెల్లడించారు. ఈ కేసులో సంబంధిత వ్యక్తిని విచారించి, వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి సైతం పంపించామన్నారు. అయితే, దర్యాప్తు కొనసాగుతుండగానే.. ఈ నెల 11న బజ్జూరి తిరుమలకు అన్యాయం జరిగిందంటూ చల్లూరి కోమల, మొలుగూరి లక్షి ్మ మరికొందరు మహిళలతో కలిసి ఏసిపి కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో తాను విధుల్లో భాగంగా బయట ఉండటంతో, వారు నేరుగా సమీపంలోని జాతీయ రహదారిపైకి చేరుకుని సుమారు అరగంట పాటు ధర్నా నిర్వహించారని



తెలిపారు. దీనివల్ల హైవేపై ట్రాఫిక్ స్తంభించిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రజా రవాణాకు ఆటంకం కలిగించినందుకు గాను బజ్జూరి తిరుమల, చల్లూరి కోమల, మొలుగూరి లక్షి ్మలపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఏసిపి స్పష్టం చేశారు. రోడ్డెక్కితే సహించేది లేదు....జాతీయ రహదారుల మీదుగా అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే రోగులు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ప్రయాణిస్తుంటారని ఏసిపి గుర్తు చేశారు. రోడ్లపై బైఠాయించడం వల్ల వారంతా తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి చట్టపరమైన మార్గాలను అన్వేషించాలని, పోలీసులపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలా కాకుండా భవిష్యత్తులో ఎవరైనా జాతీయ రహదారులపై ధర్నాలకు దిగి ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షి ంచేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి మాధవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

వెంకట్రావుపల్లి లో భూ ఆక్రమణ పై న్యాయ విచారణ జరపాలి

టిఆర్‌పీ డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లిలో భూకబ్జాకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుడు పత్తి కృష్ణారెడ్డిని పై న్యాయ విచారణ జరపాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్‌పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీకుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని, పోలీసులను డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వెంకట్రావుపల్లికి చెందిన కన్నబోయిన ఓదెలు అనే సాధారణ రైతు.. 2018లో పత్తి విష్ణువర్ధన్ రెడ్డి (కృష్ణారెడ్డి సోదరుడు) వద్ద 1 ఎకరం 4 గుంటల వ్యవసాయ భూమిని రూ. 10.40 లక్షలకు కొనుగోలు చేశాడు. సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన ఈ భూమి రిజిస్ట్రేషన్.. విక్రేతల కుటుంబ వివాదాల వల్ల జాప్యం జరిగింది. ఈ పరిస్థితిని అదునుగా భావించిన సర్పంచ్ భర్త పత్తి కృష్ణారెడ్డి.. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని 2022లో అక్రమంగా ఆ భూమిని తన పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారని రజనీకుమార్ యాదవ్ మండిపడ్డారు. భూమి ఇవ్వకపోగా, గతంలో తీసుకున్న డబ్బు మొత్తం కూడా ఇవ్వకుండా కేవలం రూ. 2.70 లక్షలు విసిరేస్తానని, ఏమైనా చేసుకుంటే చేసుకోండంటూ ఓదెలును బెదిరించాడని ఆరోపించారు. పత్తి కృష్ణారెడ్డి చేసిన అన్యాయం, బెదిరింపులు తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన ఓదెలు.. గత నెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. చికిత్స పొందుతూ 3వ తేదీన మృతి చెందాడు. కాంగ్రెస్ నాయకుడైన కృష్ణారెడ్డి వేధింపులే రైతు మరణానికి కారణమని, అయినప్పటికీ అధికార పార్టీ



అండదండలతో పోలీసులు నిందితుడిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రజనీకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ టిఆర్‌పీ వారికి అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. నిందితుడు పత్తి కృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ స్థానిక పోలీసులకు ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పోలీసుల వైఖరి మారకపోతే కరీంనగర్ సిపి ఏసిపి లకు నేరుగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, యాదవ కుటుంబానికి వారి భూమి వారికి అప్పగించకుంటే.. స్థానిక నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్‌పీ మండల అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున, నాయకులు బొడ్డు దేవదాస్, బొడ్డు సుమన్, ఇమ్మడి ఉదయ్ కుమార్, తామన్ రామన్ కుమార్, మృతుడు ఓదెలు కుమారుడు కన్నబోయిన కుమారస్వామితో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

జమ్మికుంట మార్కెట్ లో రికార్డు స్థాయి ధర పలికిన పత్తి

..గరిష్ట ధర రూ 9200..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం కొత్త పత్తికి ఈ మధ్యకాలంలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయి ధర పలికింది. క్వింటాల్ కు రూ 9200 అత్యధిక ధర పలికింది. మంగళవారం రోజున రైతులు పండించిన కొత్త పత్తిని 120 వాహనాలలో 690 క్వింటాళ్ల పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ 9200, మోడల్ ధర రూ 8900, కనిష్ట ధర రూ 8000 లతో ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు.పత్తి ధరల పెరుగుదలతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో పత్తి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులకు కొంతమేరకు ఉపశమనం కలుగుతుంది. విత్తనాలు, ఎరువులు కూలీల ధరలు పెరిగిన నేపథ్యంలో పత్తి ధరలు పెరగడం వలన రైతులకు కొంతవరకు పెట్టుబడి భారం నుండి ఉపశమనం కలుగుతుంది. సీజన్ పూర్తి అయ్యేవరకు ఇదేవిధంగా ధరలు పెరిగినట్లయితే పత్తి దిగుబడి తగ్గిన పెరిగిన ధరలతో రైతులు నష్టపోకుండా ఉంటుంది.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, ఖరీదు వ్యాపారులు, అర్థిదారులు, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయామ్ లో రేషన్ కార్డులు ఇచ్చారని మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నారని తెలిపారు. ఏ సంక్షేమ పథకానికైనా రేషన్



కార్డులను ప్రామానికంగా నిర్ధారిస్తారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్, జిపిఒ రాజు, వీఆర్ఏ కృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ విగ్రహా ధ్వంసం

తెలంగాణ ఆత్మగౌరవంపై దాడే



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మెదక్ పట్టణంలో సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం.. తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన దాడేనని రజక యువజన సంఘం రాష్ట్ర నాయకుడు నిమ్మటూరి సాయికృష్ణ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం విగ్రహంపై జరిగిన దాడి కాదని, తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు బలహీన వర్గాల మనోభావాలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహనీయుల విగ్రహాల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖిసేవా సంకల్ప్ అభియాన్ఖి హుజురాబాద్‌లో కొనసాగుతోంది. ఇందులో భాగంగా పట్టణ బిజెపి నాయకులు ఖిమార్పు కథఖి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలిశారు. మోదీ ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా వారి జీవితాల్లో వచ్చిన సానుకూల మార్పులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి, సామాజిక భద్రతే ప్రధాన లక్ష ్యంగా ప్రధాని మోదీ అనేక అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్నదే కేంద్ర ప్రభుత్వ దృఢ సంకల్పమని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, కార్యక్రమ కన్వీనర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, ప్రధాన కార్యదర్శి గంట సంపత్, ఉపాధ్యక్షుడు ఇల్లందుల ప్రణీత్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, యంసని శశిధర్, కొత్తకొండ ఉమాశంకర్, క్యాస వెంకటేష్, కుసుమ సమ్మయ్య, బూత్ అధ్యక్షులు కుర్ర సంపత్, యాట రాజేష్ కన్నా, సోషల్ మీడియా కన్వీనర్ దాసరి వీరన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

టౌన్ సిఐ కరుణాకర్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన ఎల్కపల్లి నితీష్ అనే యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ టి. కరుణాకర్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన వివరాలు తెలిపారు.

ప్రశాంతంగా టాస్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖ అధికారి జ. శారద

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 2 పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు ఉదయం సెషన్‌లో పదో తరగతి అభ్యర్థులు 37 మందికి గాను 29 మంది హాజరయ్యారని, హాజరు శాతం 78గా నమోదైందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 59 మంది అభ్యర్థులకు గాను 50 మంది హాజరయ్యారని, హాజరు శాతం 85గా ఉందని వివరించారు. మధ్యాహ్నం నిర్వహించిన పదో తరగతి పరీక్షకు 2 మంది అభ్యర్థులకు గాను ఒకరు హాజరయ్యారని, హాజరు శాతం 50గా నమోదైందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

అన్నపూర్ణేశ్వరి అవతారంలో దుర్గామాతకు పూజలు

- 400 మందికి అన్నదానం





సుల్తానాబాద్, ప్రభాతవార్త : పూసాల గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.పూజల అనంతరం నిర్వహించిన నిత్య అన్నదాన కార్యక్రమంలో సుమారు 400 మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబం అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, పెగడ కిషన్, నల్ల శంకరయ్య , వడ్నాల రమేష్, అడిగొప్పుల లింగమూర్తి, పెగడ అంజయ్య, నల్ల వెంకన్న, కండక్టర్ శంకరయ్యతో పాటు పూసాల గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓదెల బతుకమ్మ ఘాటును సందర్శించిన డిఎల్పీఓ. దేవకి దేవి



ఓదెల,ప్రభాతవార్త:
ఓదెల మండలంలో పర్యటనలో భాగంగా డీఎల్పీఓ దేవికి దేవి మంగళవారం ఓదెల గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాటును సందర్శించారు ఈ సందర్భంగా బతుకమ్మ ఘాట్ తోపాటు చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆమె పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు బతుకమ్మ ఘాటును తీర్చిదిద్దడంతో పాటు పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచుతున్న సర్పంచ్ సతీష్ కు అలాగే పాలకవర్గ సభ్యులను అభినందించినారు గ్రామ అభివృద్ధి తోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



క్రికెట్ జట్టుకు టీ షర్టు పంపిణీ



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో 12వ వార్డు సభ్యురాలు బొంగాని వనిత రమేష్ ఆధ్వర్యంలో క్రికెట్ జట్టుకు టీ షర్టు పంపిణీ చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు టీ షర్టు అందజేసి వారిని ప్రోత్సహించారు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత,స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోషాలు,ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు ఆవుల రాజు,ఎదుళ్ల కనకయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొట్నాల శంకరయ్య,బీరయ్య,సిరికొండ కొమురయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,పెద్దాపూర్ ఉపసర్పంచ్ జేకే యాదవ్,జూలపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ పాఠకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జూలపల్లి,ప్రభాతవార్త:
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొక్కుల వెంకటేష్ దంపతుల కుమార్తె భవిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా,ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 3,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం చేయడం అభినందనీయం మని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు,వార్డు సభ్యుల ఫోరం పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జ్ తీగల అశోక్ గౌడ్,వార్డు సభ్యులు మహేందర్,పోచాలు,గుండు చంద్రమౌళి,కనక శేఖర్,శివ, అంజి,సంపత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో శ్రీ వాగ్దేవి విద్యార్థులకు తృతీయ స్థానం

మల్యాల , ప్రభాతవార్త:

ఈనెల 10 నుండి 12 వరకు ఆసిఫాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో మల్యాల మండల కేంద్రానికి చెందిన శ్రీ వాగ్దేవి హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సంపాదించినట్లు పాఠశాల వాగ్దేవి పాఠశాల చైర్మన్ పోకల నరేష్ కుమార్ తెలిపా, గసెప్టెంబర్ 30న మల్యాల లోని శ్రీ వాగ్దేవి హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 20 మంది బాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు,ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో శ్రీ



వాగ్దేవి హైస్కూల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి, రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాంస్య పతకాలను అందుకోగా, ఈ మేరకు క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేష్ కుమార్ అభినందించారు,

హైదరాబాద్‌కు ధీటుగా జగిత్యాల జేఎన్‌టీయూ

యూనివర్సిటీ హోదా దిశగా అడుగులు. త్వరలో ఎంబీఏ కోర్సు

ఏఐ సహా ఆధునిక సాంకేతికతలో శిక్షణ.. విద్యార్థులకు కొలువులే లక్ష్యం

కొండగట్టు అంజన్న దర్శించుకున్న జేఎన్‌టీయూ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి

మల్యాల, ప్రభాతవార్త:

సాంకేతిక విద్యలో జగిత్యాల జేఎన్‌టీయూ కళాశాలను హైదరాబాద్ ప్రధాన క్యాంపస్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి వెల్లడించారు. అత్యాధునిక వసతులు, నాణ్యమైన విద్యతో ఉత్తర తెలంగాణ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. జగిత్యాల క్యాంపస్‌కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే ఎంబీఏ వంటి కొత్త కోర్సులను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు,హైదరాబాద్ ప్రధాన క్యాంపస్ తర్వాత జగిత్యాల (సుల్తానాపూర్) కళాశాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని జయలక్ష్మి చెప్పారు. ఇప్పటికే న్యాక్, ఎన్బీఏ గుర్తింపులు సాధించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక భవనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఉత్తర తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గించేలా జగిత్యాల క్యాంపస్‌ను మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.కాగా యూనివర్సిటీ హోదా అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని,

కోనేరుపల్లి గ్రామానికి మళ్లీ జాతీయ గౌరవం

గ్రీన్ ఎనర్జీ పంచాయతీలో దేశంలోనే ద్వితీయ స్థానం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని కోనేరుపల్లి గ్రామం మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. భారత ప్రభుత్వం సెప్టెంబర్ నెలలో చేపట్టిన గ్రీన్ ఎనర్జీ పంచాయతీ ప్రణాళికలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు దేశవ్యాప్తంగా ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇందుకుగాను ఆయనకు రూ.20 వేల నగదు బహుమతి లభించింది. కేంద్రస్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకోవడం ఆయనకు ఇది రెండోసారి కావడం విశేషం.క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. భారత గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా, దేశంలోని 1.5 లక్షలకు పైగా గ్రామ సర్పంచులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ యాప్ ద్వారా గ్రామాల మధ్య అనుభవాల మార్పిడికి అవకాశం కలుగుతోంది.ఈ విజయం శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం, పాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అందించిన సహకారంతోనే సాధ్యమైందని సర్పంచ్ వేణుగోపాల రాజు తెలిపారు. వారి



ప్రోత్సాహం, మార్గదర్శకత్వం గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు.గ్రామస్తుల సహకారంతోనే సాధ్యం అయింది కాసు వేణుగోపాల్ రాజు సర్పంచ్: కోనేరుపల్లిజాతీయ స్థాయి గుర్తింపు రావడానికి, పాలక వర్గ సభ్యులు మండల అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు, మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి టీ శ్రీనివాస్ అధికారులతో పాటు గ్రామస్తుల సహకారంతో ఈ ఘనతకు కారణమని, గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

జేఎన్టీయూ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ ను కలిసిన సర్పంచ్ కుమార్

మల్యాల ,ప్రభాతవార్త

:ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులకు అందుబాటులో 2007లో ఏర్పాటుచేసిన కొండగట్టు నాచుపల్లి జేఎన్టీయూ కళాశాల ను యూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేయాలని మల్యాల మండలం ఓబులాపూర్ సర్పంచ్ గ్యాదం కుమార్ కోరారు, మంగళవారం నాచుపల్లి జేఎన్టీయూ కొండగట్టు పర్యటన నిమిత్తం వచ్చిన జేఎన్టీయూ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, జేఎన్టీయూ కళాశాల యూనివర్సిటీ అప్ గ్రేడ్ కు అన్ని విధాల అనుకూలంగా ఉండడంతో పాటు



ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అభివృద్ధికై అవకాశాల తోపాటు ఉత్తర తెలంగాణలోని మూడు ఉమ్మడి జిల్లాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి, విద్యార్థుల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని కళాశాయూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ ప్రొఫెసర్ కు విన్నవించారు,

మల్యాల లో కోతుల దండయాత్ర,

,,,బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

పట్టించుకునే వారేరి?

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల పట్టణంలో వానరాల బెడదతో ప్రజలు గజగజలాడుతున్నారు, రోజు రోజుకి కోతుల సంఖ్య పెరిగిపోయి నేటి దాడులతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు, ఉదయం, పగలు, రాత్రి తేడా లేకుండా కోతులు గుంపులుగా రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి, జనాలపై దాడులకు పాల్పడుతున్నాయి, మంగళవారం ఉదయం బ్లూక్ చౌరస్తా వద్ద వందలాది కోతులు గుంపులుగా బయలుదేరి హంగామా సృష్టించాయి, దీంతో ఈ ప్రాంతంలో వచ్చే పోయే వాహనదారులతోపాటు ప్రజలు అవి అక్కడనుండి వెళ్లేంతవరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు, మల్యాల



లో ఎన్నికల సమయంలో కోతుల బెడద తొలగిస్తామన్న హామీ నెరవేరడం లేదని, కోతుల భయంతో పిల్లలు, వృద్దులు బిక్కు బిక్కుమంటున్నారని, పంట పొలాల్లో కూడా రైతులను అడుగుపెట్టనివ్వడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

చొప్పదండి వార్త



నవశక్తి దుర్గామాత వద్ద కుంకుమ పూజలు

మల్యాల ,ప్రభాతవార్త:



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్యాల మండలంలో దుర్గాదేవి మండపాల వద్ద ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు, మంగళవారం సాయంత్రం నవశక్తి దుర్గామాత వద్ద కుంకుమ పూజలను భారీ ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక అలంకరణ జరిపి పూజ కార్యక్రమాలు నిర్వహించారు,

వ్యవసాయ చట్టాలు.. రైతు చట్టాలు

సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలోని రైతులందరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కరీంనగర్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ చట్టాలు, రైతులకు సంబంధించిన చట్టాలు, రైతుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 16న శుక్రవారం ఉదయం 10 గంటలకు చొప్పదండి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశ మందిరంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ సదస్సులో రైతులకు సంబంధించిన వివిధ చట్టాలు, రైతుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు పొందే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.కావున చొప్పదండి మండలంలోని రైతులందరూ, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన చట్టాలు, సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవాలనుకునే రైతులు, ఈ సదస్సుకు హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యాయం చేయాలంటూ.....మృత దేహం తో ఆందోళన

రూరల్ ఏసీపీ హామీ తో ఆందోళన విరమణ

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన కత్తెరమల్ల రమేష్ విద్యుత్ మరమ్మత్తు పనుల్లో భాగంగా హైమాస్ట్ స్తంభం మీద నుండి విద్యుత్ షాక్ తగిలి కింద పడి తీవ్ర గాయాలతో చికిత్స నిమిత్తం కరీంనగర్, హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోవడం తో సోమవారం చనిపోయిన విషయం విధితమే. మంగళవారం మృత దేహం గ్రామానికి చేరుకోవడం తో రమేష్ మృతికి కారణం గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, భర్త సాంబారి కొమురయ్య కారణం అంటూ, వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలంటూ మృతుడి కుటుంబ సభ్యులు, మాల సంఘం నాయకులు, బంధువులు ఆరోపిస్తూ తమకు న్యాయం చేయాలంటూ మృతదేహాన్ని సర్పంచ్ ఇంటి ముందు వేసి ఆందోళన కు దిగారు. ఘటనా స్థలానికి పోలీసులు భారీగా మోహరించడం తో గ్రామం లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఏసీపీ జి విజయ్ కుమార్ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇవ్వడం తో మృతుడి బంధువులు, మాల సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు అందోళన విరమించి శాంతించారు. అనంతరం సర్పంచ్ భారతమ్మ ఇంటి ముందు నుండి మృత దేహాన్ని తీసుకొని వెళ్లడం తో ఆందోళన సద్దు మణిగింది. సీఐ బిల్లా కోటేశ్వర్, ఎస్సై బి జగదీశ్వర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చెరువులో పడి మృతి

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఉప్పుల సమ్మయ్య (60) చెరువులో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆయన కుమార్తె చింతల రమ్య ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయన స్థానిక చెరువులో పడి మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న నాయకుడు

బోయిన్ పల్లి ప్రభాతవార్త

ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి జమ్మి మొక్కలను దేశాయ్ పల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలత శ్రీనివాస్ రెడ్డి నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా గత ఆరు సంవత్సరాలుగా ఊరి ఊరికో జమ్మి చెట్టు గుడి గుడికో జమ్మి చెట్టు అనే నినాదంతో తెలంగాణ అంతట గ్రామ గ్రామాన జమ్మి చెట్టు ఉండాలని రానున్న భావితరాలకు మన సంప్రదాయం జమ్మి చెట్టు గురించి తెలియజేసేలా ముందుకు సాగుతున్నారు అందులో భాగంగా ఈరోజు దేశాయపల్లీ గ్రామంలో హనుమాన్ ఆలయ ఆవరణలో జమ్మి మొక్క నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు కొంకటి శేఖర్ ఉపసర్పంచ్ కుర్మా మనోహర్ బి ఆర్ ఎస్



యూత్ నాయకులు మల్లరపూ చందు ఎమ్ డీ హుస్సేన్ కట్కూరి అంజనేయులు మానేరు లక్ష్మారెడ్డి కుడుకుల దుర్గయ్య మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

వట్టిమల్లలో అన్నపూర్ణ దేవిగా దుర్గామాత దర్శనం

..ప్రభాత వార్త కోనరావుపేట

అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.రాజన్న సిరిసిల్ల జిల్లా,కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవాల్లో మూడోరోజు సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణదే విగాఅలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించగా,దాదాపు 500 మంది గ్రామ ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు .ఈసందర్భంగా కోనరావుపేట మండల ఫాక్స్ చైర్మన్ చేపూరి గంగాధర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల,గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతన్నలు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండ వెంకటేష్. మార్కెట్ డైరెక్టర్ కరె శంకర్ దుర్గామాత ఆలయ చైర్మన్ జవ్వాజి తిరుపతి, ఉపసర్పంచ్ గంగారం సంపత్,గ్రామప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని ప్రసిద్ధ బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, భక్తులు క్యూలైన్లలో నిలబడి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. మొక్కులు చెల్లించుకుని, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది, పోలీసులు ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.



బీసీ అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

దేశంలో తెలంగాణ రాష్ట్రం లో జనాభా ప్రాతిపదికన అధిక జనాభా ఉన్న బీసీ ప్రాంతాలలో బీసీ అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గం లను ఏర్పాటు చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. రాజకీయంగా తరతరాలుగా వెనుకబాటు తనానికి బీసీ లు గురవుతున్నారని రాజకీయంగా ముందుకు పోవాలంటే జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ ,పార్లమెంట్ నియోజకవర్గాలు విభజన చేయవలసిందిగా తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ



యువత పెద్ద ఎత్తున ఎన్నికలలో పోటీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ వంశీ సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ వేళ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపల్ అధికారులు

వార్డుల లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించిన

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

సద్దుల బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా వేములవాడ పట్టణంలో సానిటేషన్ పై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పలు వీధులలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. మహిళలు బతుకమ్మ ఆడేందుకు వార్డులలోని ఖాళీ స్థలాలను చదును చేసి మొరాన్ని పోసి శుభ్రం చేస్తున్నారు. అలాగే మురికి కాల్వలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పర్యటించి శానిటేషన్ పై మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచడమే లక్ష ్యంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, వీధుల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.



ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులకు సూచించారు,బతుకమ్మ పండుగను ప్రజలందరూ పరిశుభ్రమైన వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పట్టణ పరిశుభ్రతలో ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ స్వచ్ఛ ఆటో లకు ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి అని నిర్దేశిత ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని ప్రజల సహకారం ఉంటేనే పట్టణం మరింత పరిశుభ్రంగా ఉంటుందని వారన్నారు,వారి వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

వేములవాడ వార్త



అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చి అమ్మవారు

ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

చందుర్తి: ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు మూడవరోజు మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెల్లి కాశీనాథం. అటుకుల మధుసుధన్.ఆడ గట్ల గంగాధర్. గడ్డం అనిల్, వడ్నాల శ్రీనివాస్. శశాంక్. మానుకనాగరాజు. చిగుర్ల గిరీష్ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని దీక్ష చేపట్టారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా భక్తుల దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దసరా సెలవుల్లో దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి సీఐ రవీందర్..

చందుర్తి : ప్రభాతవార్త



దసరా పండుగ సెలవులను పురస్కరించుకుని స్వగ్రామాలకు .బంధువుల ఇళ్లకు, విహారయాత్రలకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ రవీందర్ పిలుపునిచ్చారు.. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇళ్లను ఖాళీగా ఉంచి వెళ్లే సమయంలో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలిపారు. ఇళ్లకు సీసీ కెమెరాలు, సెక్యూరిటీ అలారాలు ఏర్పాటు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు అదనపు తాళాలు వేయాలని సూచించారు. ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో వెల్లడించవద్దన్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. దసరా సందర్భంగా పోలీసులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని సీఐ రవీందర్ తెలిపారు. ప్రశాంతత వాతావరణం లో బతుకమ్మ, దసరా పండుగలను నిర్వహించుకోవాలని సీఐ, కోరారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం.

.ఢిల్లీ నిరసనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



.వేములవాడ ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు గౌరవం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఢిల్లీలోని బారాఖంబా రోడ్ నుంచి సుప్రీంకోర్టు వరకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఓటు చోరీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

టాస్క్‌ఫోర్స్ పోలీస్ లు చాకచక్యంగా దాడి అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

11 ఆవులు,రెండు వాహనాలు స్వాధీనం

మంథని రూరల్ ప్రభాతవార్త:

అక్రమంగా ఆవులను తరలిస్తున్న ముఠాను రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ములుగు జిల్లా నుంచి కరీంనగర్ పట్టణానికి అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మంథని మండలం అక్కేపల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా . పశువులను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. వాహనాల్లో తరలిస్తున్న 11 ఆవులను,అలాగే ఒక మహీంద్రా క్యాంపర్,ఒక అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఆవులను తరలిస్తున్న ఇస్లావత్ సోమన్న, ఎం.డి. తుఫాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్వాధీనం చేసుకున్న పశువులు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు



అప్పగించారు.అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేయాలి

జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్

నీటి యాజమాన్యం, పోషకాల వినియోగంపై రైతులకు సాంకేతిక శిక్ష

ముత్తారం, ప్రభాతవార్త:

ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేయాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో మంగళవారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు పద్ధతులు, అధిక దిగుబడుల సాధనపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావిత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయిల్‌పామ్ తోటల్లో నీటిని పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సమతుల్య పోషకాలను అందించడం ద్వారా పుష్పాల పెరుగుదల, గెలల ఏర్పాటు మెరుగుపడి దిగుబడులు పెరుగుతాయని వివరించారు. స్లాషర్లు, స్రైడర్లు, మినీ ట్రాక్టర్లు, బిందు సేద్య పరికరాల కొనుగోలుకు ఉద్యానవన శాఖ రాయితీలు అందిస్తోందని తెలిపారు. ఆయిల్‌పామ్ తోటల్లో కోకోను అంతర పంటగా సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, దీనికి కూడా



రాయితీ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోరమాండల్ సంస్థ డీజీఎం, జోనల్ మేనేజర్ ఎన్. హరి సంస్థ ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగా, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్ ఎరువుల నిర్వహణ, పోషకాల సమతుల్యత, మొక్కల ఆరోగ్యం, దిగుబడుల పెంపుపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ బిజినెస్ మేనేజర్ వివేక్, పెద్దపల్లి మార్కెటింగ్ మేనేజర్ రాహుల్ కుమార్, రామగుండం ఉద్యానవన అధికారి జ్యోతి, ఉద్యానవన విస్తరణ అధికారి రాజశేఖర్, ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు 5500 రూ., లాభాల వాటా ప్రకటించడం అన్యాయం

కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా ప్రకటించాలి

ఐఎఫ్టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కేవలం 5500/ రూపాయలు లాభాల వాటా ప్రకటించి చేతులు దులుపుకోవడం దారుణమని, సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం పునరాలోచన చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 10!! లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మంగళవారం డిమాండ్ చేశారు.పర్మినెంట్ కార్మికులతో సమానంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా పనిచేస్తూ, సంస్థ లాభాలలో భాగస్వామ్యంఅవుతున్నప్పటికీ, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపటం దారుణం అన్నారు. సింగరేణికి లాభాలు రావడానికి కారణం కాంట్రాక్టు కార్మికులే అన్నారు. ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే వేతనం తోటి సుమారు పదిమంది కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని వారి శ్రమ



దోపిడీ చేయడం వలనే సింగరేణి కి లాభాలు వస్తున్నాయన్నారు. సింగరేణి లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులను విస్మరించడం దారుణమన్నారు. సింగరేణికి నికర లాభం 1754 కోట్లు వచ్చినట్లు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం ప్రకటించి, నికర లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 5500/ రూపాయలు ప్రకటించి చేతులు దులుపుకోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పునరాలోచన చేసి లాభాలకు కారకులైన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు నికర లాభాలలో 10!! లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు

అనిల్ కుమార్ స్మారకార్థం కమాన్ ప్రారంభం

కల్వచర్ల అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన బొంకూరి ఓదమ్మ-పోచం కుమారుడు, కీర్తిశేషులు బొంకూరి అనిల్ కుమార్ జయంతి పురస్కరించుకుని ఆయన స్మారకార్థం అంబేద్కర్ నగర్‌లో నిర్మించిన కమాన్ ను మంగళవారం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనిల్ కుమార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనిల్ కుమార్ స్మారకంగా ఏర్పాటు చేసిన కమాన్ ఆయనను ఎప్పటికీ గుర్తుచేసుకునేలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మేదరబోయిన కుమార్ యాదవ్, కాపర బోయిన భాస్కర్, చేలుకల జవహర్, రోడ్డ శ్రీనివాస్, బూరుగు రాజు గౌడ్, దామెర శ్రీనివాస్,



జాపతి శేఖర్, జనగామ రవికుమార్, గద్దల శంకర్, డివిజన్ దళిత సేనా అధ్యక్షుడు ఉట్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు మల్యాల పద్మ, కొయ్యడ పద్మ, రోడ్డ విజయ్, రేండ్ల కుమారస్వామి, కొట్టే నాగరాజు, గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంథని వార్త



నేటి సింగరేణి కార్మిక గర్జన ను విజయవంతం చేయండి

టీబీజీకేఎస్ ఓ సి వన్ ఫిట్ సెక్రటరీ గీటుకు శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త



సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం మరియు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు బుధవారం గోదావరిఖని జిఎం ఆఫీస్ గ్రౌండ్ లో నిర్వహించే సింగరేణి కార్మిక గర్జనను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ ఓసి వన్ ఫిట్ సెక్రెటరీ గీటుకు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సింగరేణి గర్జనకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హాజరు కానున్నారన్నారు. ముఖ్యంగా 2025-26 సింగరేణి లాభాలు, కార్మికులకు పంచే లాభాల వాటాపై స్పష్టతనివ్వాలనీ,ప్రతినెలా మెడికల్ బోర్డు నిర్వహించాలనీ,ప్రభుత్వం చెల్లించాల్సిన సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలని కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు,పెండింగ్‌లో ఉన్న 300 డిపెండెంట్ ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే సింగరేణి కార్మిక గర్జనను అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాటి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి పార్థివ దేహానికి మంగళవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పూలమాలవేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు.ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య,లొంకా కేశసారం సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ లు ఎరుకల ఓదెలు,కొండవేనా ఓదెలు,మాజీ ఉప సర్పంచ్ వేగోలపు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు వేగోలపు సంతోష్,వార్డ్ సభ్యులు భద్రపు శ్రీనివాస్, అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రదీప్,కొండవేనా ప్రభాకర్,పోలు హరిష్, తదితరులు పాల్గొన్నారు

దుర్గామాతను దర్శించుకున్నుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతనుకమాన్ పూర్ 2 మాజీ ఎంపీటీసీ సభ్యులు, సుందరం పౌండేషన్ వ్యవస్థాపకులు బోనాల వెంకట స్వామి పటేల్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాతను ఆయన వేడుకున్నారు.

ఘనంగా పొనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

ఆయురారోగ్యాల కోసం కోటిలింగాలలో ప్రత్యేక పూజలు

వెల్గటూర్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను అభిమానులు, అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పొనుగోటి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి స్తూ కోటిలింగాలలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే, పొనుగోటి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకుని పసిగామా యువకుల ఆధ్వర్యంలో



సోమవారం గమ్యం రెస్టారెంట్‌లో ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, పొనుగోటి శ్రీనివాసరావు అభిమానులు, అనుచరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుమోట్లపల్లిలో తీరిన తక్కువ వోల్టేజీ సమస్య

విద్యుత్ శాఖ అధికారుల చొరవతో గ్రామస్థులకు ఊరట.

... రైతుల కోసం 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

పెగడపల్లి, ప్రభాతవార్త:

తక్కువ వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏడుమోట్లపల్లి గ్రామ ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు ఊరట కల్పించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యను గుర్తించి సత్వరమే స్పందించారు. అధికారుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో పనులు చేపట్టి, అదనంగా 25 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో తక్కువ వోల్టేజీ సమస్యకు పరిష్కారం లభించింది.అలాగే వ్యవసాయ విద్యుత్ సరఫరాలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గతంలో ఉన్న 63 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 100 కేవీఏ సామర్థం గల ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలతోపాటు రైతులకు విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గనున్నాయి.ఈ పనులను విద్యుత్ శాఖ ఏడీఈ వరుణ్, ఏఈ హరీష్‌రావు, లైన్ ఇన్‌స్పెక్టర్



బాలు నాయక్ ప్రత్యేక చొరవతో చేపట్టగా, లైన్‌మన్ అభిలాష్, విద్యుత్ సిబ్బంది ఆన్మాండ్ పరుశురామ్ క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేశారు.సమస్య పరిష్కారానికి కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి గ్రామ సర్పంచ్ మైకా శ్రీవాణి సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అజ్మీరా రజిత కుమార్ నాయక్, వార్డు సభ్యుడు తోట తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజి, కారోబార్ ఇస్లావత్ తిరుపతి నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు కూడా అధికారుల చొరవను అభినందించారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ధర్మపురి, ప్రభాతవార్త

: పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా, న్యాయం కోసం వచ్చే వారికి సకాలంలో న్యాయం అందేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి వై. జానకి అన్నారు.పెండింగ్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలు, సాక్షుల హాజరు తదితర అంశాలపై పోలీసు అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. కేసుల త్వరిత పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ మండలాల స్ఐలు సదాకర్,ఉదయ్, శ్రీకాంత్, ఎక్సైజ్



ఎస్ఐ జమీల్ , లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

చంద్రఘంట రూపంలో అమ్మవారు

ధర్మపురి, ప్రభాతవార్త:

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి కలశ స్థాపన,విశ్వక్షేణ పూజలు నిర్వహించగా, మంగళవారం చంద్రఘంట రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, నవగ్రహ ,వాస్తు, శతనామార్చన, దేవి భాగవత పారాయణం, హారతి, మంత్రపుష్పం తదితర



పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ గుట్టురట్టు

అన్నారం లో 18 క్వింటాళ్ల బియ్యం సీజ్

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో పిడిఎస్ బియ్యం రీ సైక్లింగ్ దందా ను టాస్క్ ఫోర్స్ పోలీసులు గట్టురట్టు చేశారు.మంగళవారం టాస్క్ ఫోర్స్ ఏసీపి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సురేందర్ స్థానిక పోలీస్ లతో కలిసి అన్నారం గ్రామంలోని మినీ మాడర్న్ రైస్ మిల్లులో మెరుపు దాడులు చేపట్టారు. మిల్లులో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో సుమారు 18 క్వింటాళ్ల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని, విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మానకొండూరు పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. రైస్



మిల్ ఓనర్ వెల్ది వెంకన్న పై కేస్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, హెడ్ కానిస్టేబుళ్లు పాల్ సింగ్, రామ్ నాగేందర్, శ్రీనివాస్, వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఎం. రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని ఆరాధించడం, పూలను పూజించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.కళాశాల డైరెక్టర్ కె. నరేందర్ రెడ్డి



మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.ప్రిన్సిపాల్ డా. ఎ. రామ నర్సింహా రెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. ప్రసాద్ రాజు, హెచ్ఓడీలు డా. ఎం. కిరణ్ కుమార్, డా. చంద్ర మోళి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



జగిత్యాల జిల్లా ఎస్సీ మోర్చా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా అనిల్

పెగడపల్లి, ప్రభాతవార్త:



బీజేపీ జగిత్యాల జిల్లా ఎస్సీ మోర్చా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన అంకమల్ల అనిల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మర్రిపల్లి సత్యప్రకాష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి, పెగడపల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాముడి పేరు ఉచ్చరించే హక్కు కాంగ్రెస్‌కు లేదు

బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు సత్యం



పెగడపల్లి, ప్రభాతవార్త:

రాముడిని కాంగ్రెస్‌తో, రావణుడిని బీజేపీతో పోల్చడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లోని అవివేకాన్ని తెలియజేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి సత్యం విమర్శించారు. పెగడపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అయోధ్య రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి శ్రీరాముడి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. హిందూ దేవుళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీయడం తగదన్నారు. హిందువుల విశ్వాసాలను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు చింతకింది అనసూయ, మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల భవనానికి స్థల పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:



వెంగళాయిపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ భవన నిర్మాణానికి రెండు గుంటల భూమి కేటాయించాలని కార్మికులు చేసిన వినతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పందించారు. మంత్రి సూచన మేరకు మంగళవారం పెగడపల్లి తహసీల్దార్ నిజాముద్దీన్ గ్రామంలోని 320 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోకెనపల్లి గోపాల్, ఆర్ఐలు జమున, శ్రీనివాస్, సర్వేయర్ తనుజారాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి తిరుపతి, జీపీఓ అజముద్దీన్, వార్డు సభ్యులు, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు రాచర్ల నరేష్, కార్మికులు పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలం కేటాయించే అంశంపై మంత్రి స్పందించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

కోల్‌బెల్ట్‌పై గులాబీ గురి!

కార్మిక గర్జనతో రాజకీయ పట్టు కోసం యత్నం

నేడు రామగుండం సభకు కేటీఆర్ రాక

లాభాల వాటా ప్రధాన అజెండా

కాంగ్రెస్‌పై విమర్శలతో ముందుకు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో కోల్పోయిన రాజకీయ పట్టును తిరిగి సాధించుకోవడంపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) దృష్టి సారించింది. కార్మిక సమస్యలను ప్రధాన అజెండాగా మలుచుకుని కోల్‌బెల్ట్‌లో పార్టీ శ్రేణులను సమీకరించేందుకు కార్యాచరణకు సిద్ధమైంది. ఈ క్రమంలో నేడు రామగుండం వేదికగా నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన సభకు ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరుకానున్న ఈ సభ ద్వారా కార్మికుల్లో పార్టీకి ఉన్న మద్దతును చాటడంతోపాటు, సంస్థకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

గత శాసనసభ ఎన్నికల్లో కోల్‌బెల్ట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో ఆశించిన ఫలితాలు సాధించలేక పోవడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మిక సంఘాల కార్యకలాపాలు, ఉద్యోగుల సమస్యలు, లాభాల వాటా వంటి అంశాలపై దృష్టి సారిస్తోంది. సుమారు 30 వేల మందిని సభకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ



సంఖ్యకు సంబంధించిన అధికారిక నిర్ధారణ అందుబాటులో లేక పోవడంతో, సభకు హాజరయ్యే వారి వాస్తవ సంఖ్య పైనే సమీకరణ బలం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

కార్మిక సమస్యలే కేంద్రంగా..

సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు అంశాన్ని బీఆర్ఎస్ ప్రధాన ప్రచారాంశంగా ఎంచుకుంది. తమ ప్రభుత్వ హయాంలో కార్మికులకు మెరుగైన వాటా అందించామని ఆ పార్టీ నేతలు చెబుతుండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరగడం లేదని విమర్శిస్తున్నారు. లాభాల్లో 36 శాతం వాటా ఇవ్వాలనే డిమాండ్‌ను ముందుకు తెస్తున్నారు. అయితే గతంలో చెల్లించిన వాటా, ప్రస్తుత చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారిక గణాంకాలతో పోల్చినప్పుడే ఈ వాదనలపై స్పష్టత రానుంది.కార్మికుల వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణం, పన్ను మినహాయింపులు, పెండింగ్ సమస్యలు వంటి అంశాలను కూడా ఉద్యమ కార్యాచరణలో భాగం చేయాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కార్మికుల రోజువారీ సమస్యలపై నిరంతరం స్పందిస్తేనే కోల్‌బెల్ట్‌లో తిరిగి విశ్వాసం పొందగలమనే అంచనాతో ముందుకు సాగుతోంది.

బకాయిలు.. ప్రైవేటీకరణపై గురి...

సింగరేణి సంస్థకు విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు, సంస్థ ఆర్థిక పరిస్థితి, గనుల నిర్వహణలో ప్రభుత్వ విధానాలు కూడా బీఆర్ఎస్ ప్రస్తావిస్తున్న అంశాలుగా ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఉత్పత్తికి సంబంధించిన విద్యుత్ ఒప్పందాలపైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. సంస్థకు రావాల్సిన బకాయిలు రూ.60 వేల కోట్లుగా బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నప్పటికీ, ఆ మొత్తానికి సంబంధించిన విభాగాలవారీ లెక్కలు, అధికారిక వివరాలు పరిశీలించాల్సి ఉంది.

రాజకీయ పునాదుల బలోపేతం.....

కోల్‌బెల్ట్ ప్రాంతంలో కార్మికులు, వారి కుటుంబాలు, అనుబంధ రంగాలపై ఆధారపడిన ప్రజలు ఎన్నికల రాజకీయాల్లో కీలకంగా ఉంటారు. అందువల్ల సింగరేణి సమస్యలపై పోరాటం బీఆర్ఎస్‌కు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కార్మిక గర్జన సభ ఒక్కరోజు కార్యక్రమంగా మిగలకుండా, ఆ తర్వాత కూడా క్షేత్రస్థాయిలో ఉద్యమాలు కొనసాగించడం పార్టీకి కీలకం కానుంది.మరోవైపు, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే సింగరేణి ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు ఖండిస్తూ ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో రామగుండం సభకు వచ్చే స్పందన, కార్మికుల సమస్యలపై పార్టీ చేపట్టే తదుపరి కార్యాచరణ కోల్‌బెల్ట్‌లో బీఆర్ఎస్ రాజకీయ పునరాగమనానికి కొంతవరకు దిశానిర్దేశం చేయనున్నాయి.

సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా

రూ.1,754 కోట్ల లాభాల్లో కార్మికులకు వాటా

కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్

15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాలపై నిర్ణయం

సాంతింటి కల సాకారానికి హామీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు బోనస్, పెండింగ్ వారసత్వ ఉద్యోగాల సమస్య పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసింది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ వివరాలను వెల్లడించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌తోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశంలో పాల్గొన్నారు.

లాభాల్లో 34 శాతం వాటా

సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా ప్రకటించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రూ.1,754 కోట్ల లాభాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సంస్థ అభివృద్ధిలో కార్మికుల శ్రమ కీలకమని, వారికి ఆర్థిక ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో లాభాల వాటా ప్రకటించినట్లు పేర్కొంది. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందనుందని సమావేశంలో వివరించినట్లు సమాచారం.

దసరా సందర్భంగా ఒక్కో కార్మికుడికి రూ.1,10,250 చొప్పున బోనస్ ప్రకటించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. లాభాల వాటా, దసరా బోనస్ వేర్వేరు ప్రయోజనాలు కాగా, వాటి చెల్లింపుల వివరాలు కార్మికులకు అందే మొత్తంపై స్పష్టత ఇవ్వనున్నాయి. ప్రకటించిన మొత్తాలు, అర్హుల సంఖ్య, చెల్లింపుల షెడ్యూల్‌పై సంస్థ అధికారిక వివరాలు కీలకం కానున్నాయి.

కాంట్రాక్టు కార్మికులకూ బోనస్

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించినట్లు ప్రభుత్వం తెలిపింది. బొగ్గు ఉత్పత్తి, ఇతర అనుబంధ పనుల్లో కాంట్రాక్టు కార్మికుల సేవలు కూడా ముఖ్యమైనవని పేర్కొంది. అయితే ఈ బోనస్ చెల్లింపునకు సంబంధించిన అర్హతలు, అమలు విధానం, చెల్లింపు గడువు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు వెలువడాల్సి ఉంది.

కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. నివాస సదుపాయాలు, కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది. ఈ పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలు, ఆర్థిక సహాయం వివరాలు వెల్లడైతే కార్మికులకు ప్రయోజనాలపై స్పష్టత రానుంది.

15 రోజుల్లో ఉద్యోగాల సమస్యపై చర్యలు

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న వారసత్వ ఉద్యోగాల అంశంపై ఉప ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేసినట్లు సమాచారం. విజిలెన్స్ విచారణలు, పెండింగ్ కేసుల కారణంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 15 రోజుల్లో ఈ సమస్య పరిష్కారానికి సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

సింగరేణి కార్మికుల సంక్షేమం, లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికుల బోనస్, వారసత్వ ఉద్యోగాల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం చేసిన ప్రకటనలు కోల్‌బెల్ట్ ప్రాంతంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వీటి అమలు, చెల్లింపులపై స్పష్టత, ఉద్యోగాల సమస్య పరిష్కారంలో పురోగతిపైనే కార్మిక కుటుంబాల దృష్టి నిలిచింది.

ఉద్యోగాల పేరుతో యువతను సైబర్ నేరాల్లోకి లాగుతున్నారు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్‌పై అప్రమత్తత అవసరం

పోలీసుల సైబర్ భద్రత అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

సైబర్ నేరగాళ్లు అధిక వేతనాలు, ఆకర్షణీయమైన ఉద్యోగాల పేరుతో యువతను ప్రలోభపెట్టి నేరాలకు వినియోగించుకుంటున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ప్రజలు, ఉద్యోగుల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఉద్యోగులు, అధికారులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జోన్, రామగుండం సర్కిల్, ఎన్టీపీసీ పోలీసులు, రామగుండం సైబర్ క్రైమ్ పోలీసులు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు అధిపతి ఫియాజ్ టైయబ్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీపీసీ సంస్థ, స్థానిక పోలీసుల మధ్య గత 4050 ఏళ్లుగా కొనసాగుతున్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని, పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అవసరమని, యువ ఇంజనీర్లు తమ నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని కోరారు. సందేహాస్పద సందేశాలు, లింకులు, ఫోన్ కాల్స్ లేదా డబ్బు బదిలీకి సంబంధించిన అభ్యర్థనలు వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా ఆగి, ఆలోచించి, వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజల భయం, అత్యాశ, బలహీనతలు, అత్యుత్సాహాన్ని నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని హెచ్చరించారు. ఇతరులు ఎదుర్కొన్న మోసాల గురించి తెలుసుకుని అప్రమత్తంగా ఉంటే నష్టాలను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సైబర్ నేరాల పద్ధతులను వివరించే వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీసీపీఎస్ ఏసీపీ రంగా రెడ్డి, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎన్టీపీసీ ఎస్ ఐ వెంకట్, సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టాస్ సప్లిమెంటరీ పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 2 పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు ఉదయం సెషన్‌లో పదో తరగతి అభ్యర్థులు 37 మందికి గాను 29 మంది హాజరయ్యారని, హాజరు శాతం 78గా నమోదైందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 59 మంది అభ్యర్థులకు గాను 50 మంది హాజరయ్యారని, హాజరు శాతం 85గా ఉందని వివరించారు. మధ్యాహ్నం నిర్వహించిన పదో తరగతి పరీక్షకు 2 మంది అభ్యర్థులకు గాను ఒకరు హాజరయ్యారని, హాజరు శాతం 50గా నమోదైందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ

సీపీ అంబర్ కిషోర్ ఝా

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఎన్టీపీసీ ఉద్యోగులు, అధికారులకు పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నకిలీ లింకులు, అనుమానాస్పద కాల్స్, ఆకర్షణీయమైన ఉద్యోగాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. డబ్బు బదిలీకి సంబంధించిన అభ్యర్థనలపై తొందరపడి స్పందించకుండా ఆగండి.. ఆలోచించండి.. నిర్ధారించుకోండి" అనే సూత్రాన్ని పాటించాలని సూచించారు. యువ ఇంజనీర్లు తమ సాంకేతిక నైపుణ్యాలను సైబర్ నేరాల నివారణకు వినియోగించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫియాజ్ టైయబ్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఏసీపీలు ఎం. రమేష్, రంగారెడ్డి, సీఐ కృష్ణకుమార్, ఎస్ఐ వెంకట్, ఎన్టీపీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అత్యవసర వేళల్లో వాహనాలు సిద్ధంగా ఉండాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రజలకు పోలీస్ సేవలు వేగంగా అందించేందుకు వాహనాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్ల వాహనాల పనితీరు, నిర్వహణను పరిశీలించి, వాటి ప్రస్తుత స్థితిని స్వయంగా తనిఖీ చేశారు. పోలీస్ వాహనాలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఉపయోగించుకునేలా సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. నిర్వహణలో అలసత్వం వల్ల ప్రజలకు అందించే సేవలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎల్లప్పుడూ మంచి కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. వాహనాల సర్వీసింగ్, టైర్లు, బ్రేకులు, లైట్లు, ఇంజిన్‌తో పాటు ఇతర కీలక భాగాల పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలని పేర్కొన్నారు. వాహనాలను పూర్తి స్థాయిలో సక్రమంగా నిర్వహిస్తూ మంచి కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లను గుర్తించి రివార్డులు అందించాలని అధికారులకు సూచించారు. పోలీస్ వాహనాల సమర్థ నిర్వహణతోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, ఈ అంశాన్ని అధికారులు, సిబ్బంది బాధ్యతగా పరిగణించి నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.

కేసుల పరిష్కారంలో వేగం పెంచాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, నేరాల నియంత్రణతో పాటు ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో నిర్వహించిన సెప్టెంబర్ నెల నేర సమీక్షా సమావేశంలో పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులను సమీక్షించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అధికారి స్టేషన్‌లో అందుబాటులో ఉంటూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, చట్టప్రకారం నిష్పక్షపాత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సమర్థంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. రాత్రి గస్తీని పటిష్టం చేసి అధికారులు, బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌డీపీఎస్, నకిలీ విత్తనాల కేసుల్లో నిందితులపై చట్టప్రకారం పీడీ యాక్ట్ అమలుకు చర్యలు చేపట్టడంతో పాటు నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ సరఫరా, రవాణా, వినియోగం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా తయారీ, అక్రమ ఇసుక రవాణా, పేకాటపై నిఘా పెంచి తనిఖీలు ముమ్మరం చేయాలని తెలిపారు. చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహన తనిఖీలతో పాటు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

ఈదులగట్టపల్లిలో విబీ563పై గ్రామస్తుల ధర్నా.

.సర్వీస్ రోడ్ నిర్మించాలని డిమాండ్

..మానకొండూరు, ప్రభాతవార్త:

మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి గ్రామానికి సర్వీస్ రోడ్డు, కనెక్టివిటీ కల్పించాలని కోరుతూ గ్రామస్తులు జాతీయ రహదారి 563పై గంటపాటు ధర్నా చేపట్టారు. దీంతో హైవేపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.గ్రామ సర్పంచ్ మీసా సత్యనారాయణ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా సరైన రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు రాంగ్ సైడ్ నుంచి రావాల్సి వస్తోందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో రైతులు, ఉద్యోగులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విబీ 563 పనుల్లో భాగంగా అధికారులు రాత్రి 12 గంటలకు వంద మంది పోలీసులతో వచ్చి తెల్లవారుజామున 4 గంటల్లోపే రోడ్డు పనులు పూర్తి చేశారని ఆరోపించారు.విషయం తెలుసుకున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, సీఐ శ్రీలత, ఎస్ఐ తిరుపతి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన విరమించాలని కోరారు. అయితే కలెక్టర్, ఎస్పీఎఫ్ఏఐ



అధికారులు, కాంట్రాక్టర్ వచ్చే వరకు ధర్నా విరమించబోమని గ్రామస్తులు స్పష్టం చేశారు.అనంతరం తహసీల్దార్ విజయ్ కుమార్ అక్కడికి చేరుకొని గ్రామస్తులతో చర్చించారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ధర్నా స్థలికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. అండర్ పాస్ తో పాటు సర్వీస్ రోడ్డు నిర్మాణమయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి వి రామకృష్ణ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రంగధాముని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని రంగదాముని పల్లి గ్రామానికి చెందిన నర్ర రాజిరెడ్డి (55) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అప్పులు అధికం



కావడంతో మనస్థాపం చెంది మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుడి భార్య మంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు

సామాజిక సేవకుడు భోజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

విదేశాల్లో స్థిరపడినా మాతృభూమిపై మమకారంతో, స్వగ్రామ,మండల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ పలువురికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న ప్రవాస భారతీయుడు, సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా మంగళవారం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.గొల్లపల్లి మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన భోజేందర్ రెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం అమెరికాలో స్థిరపడ్డారు. అయినప్పటికీ, తాను పుట్టిన గడ్డపై మమకారంతో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆపన్నహస్తం అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహకారం అందించడంతో పాటు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ 'నేనున్నానంటూ' అండగా నిలుస్తున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.ఎంతోమందికి ఆత్మీయుడిగా, ఆపదలో ఆదుకునే అన్నగా పేరొందిన భోజేందర్ రెడ్డి మంగళవారం స్వగ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మండలం లోని శంకర్రావుపేట,మల్లన్నపేట ,శ్రీరాములపల్లిగ్రామస్థులు యువకులు ,పలువురు నాయకులు, గ్రామస్తులు వెంగలాపూర్ క్రాస్‌రోడ్ వద్ద ఆయనకు పూల మాలలు వేసి పుష్పగుచ్ఛాలు



అందించి, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.మహిళలు మంగళహారతులతో సాదరంగా స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట ,శ్రీరాములపల్లి ,మల్లన్నపేట సర్పంచులు గోలి గంగారెడ్డి , సల్లూరి శోభన్ గౌడ్,సిద్ధెంకి లక్ష్మీ మల్లారెడ్డి, ఉపసర్పంచులు గుర్రం రంజిత్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి,నాయకులు ఆవారి చందు,తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

20 క్వింటాల్ రేషన్ బియ్యం పట్టివేత.

. మానకొండూర్, ప్రభాతవార్త



: మానకొండూరు మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో అక్రమంగా నిలువ చేసిన 20 క్వింటాల రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి మానకొండూరు పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బుడగజంగల కాలనీలో నూనె మల్లయ్య పాత ఇనుప సామాను దుకాణంలో రేషన్ బియ్యం నిల్వ చేశారని సమాచారం మేరకు స్థానిక పోలీసులతో దాడి చేయగా సుమారుగా 20 క్వింటాల రేషన్ బియ్యని పట్టుకొని, నిర్వాకుడు మల్లయ్య పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి మండపాల్లో పూజలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త,అక్టోబర్13



: మండల వ్యాప్తంగా దుర్గాదేవి మండపాల్లో రెండో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పర్లపల్లి, ఇందిరానగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ సందర్శించి అమ్మవారు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్లపల్లి లో శివ పరమేశ్వర యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో రమేష్ ను సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. సర్పంచులు సూరం స్వప్న మహేందర్ రెడ్డి, అవుదుర్తి రామ్ కిషన్, ఆలయ కమిటీ చైర్మన్ నగునూరి మధు, వార్డు సభ్యులు రాయనేని రవి, నాయకులు ముప్పిడి సంపత్ రెడ్డి, సుద్దాల రాజేష్, చిందం చంద్రమోళి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే వెంటనే స్పందించిన ఏఈ

పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

రామగిరి ప్రభాతవార్త

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ తో రైతుల పంటలు ఎండిపోకుండా, రైతులు ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని ఏఈ మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి, ఆ,విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో వెంటనే కాలిపోయిన 63కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు, సమస్యను సత్వరమే పరిష్కరించి తమ పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకున్న ఏఈ మహేందర్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ పనులకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి.ప్రివెంటర్లు తీసివేయాలి, కరెంటు వచ్చిన వెంటనే అన్ని మోటర్లు ఒకేదఫా ఆన్ అవుతాయి, కనుక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్,లు కాలిపోయే అవకాశము



వుంది అని తెలిపినారు,విద్యుత్ సరఫరా వ్యవస్థపై అధిక భారం పడకుండా రైతులు తమ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు నిబంధనల ప్రకారం కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏఈ మహేందర్ రెడ్డి సూచించారు. విద్యుత్ పరికరాల సామర్థ్యానికి అనుగుణంగా వినియోగం ఉండాలని, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్పందించిన ఏఈ మహేందర్ రెడ్డి విధుల పట్ల రైతులు హర్షం వ్యక్తం చెస్తున్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కొట్టేపల్లి సుధాకర్ సెస్ డైరెక్టర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సెస్ డైరెక్టర్ కోట్టేపల్లి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి

రైతుల పంటలను కాపాడాలి

గ్రామ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు అను ముల భాస్కర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



రైతులకు 24 గంటల విద్యుత్ ను అందించాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిలోజి పల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన విధంగా కరెంటు లేక రైతుల పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం విద్యుత్ ను రైతులకు సరిపడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బి.ఆర్.ఎస్ నేతలు ఉన్నారు.

మంథని జేఎన్టీయూలో బతుకమ్మ సంబరాలు

రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.కళాశాల ఆవరణలో ఉదయం నుంచే బతుకమ్మ సందడి నెలకొంది. కళాశాలలోని ఆరు బ్రాంచీలకు చెందిన విద్యార్థులు పోటీపడి బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మలను ర్యాలీగా తీసుకెళ్లి, సంప్రదాబద్ధంగా నిమజ్జనం చేశారు. విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్‌తో పాటు ఆరు బ్రాంచీల విద్యార్థులు, ఉద్యోగులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.